RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో

తెలంగాణ సేన దినపత్రికలో పనిచేయుటకు

విలేకరులు కావలెను

జిల్లా రిపోర్టర్ లు, నియోజకవర్గ రిపోర్టర్ లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు కావలెను.

9959236324 9951247932

PUBLISHED FROM : HYDERABAD సంపుటి : 10 సంచిక : 202 సోమవారం 17 - 02 - 2025 ఎడిటర్ : బొమ్మరబోయిన వెంకన్న ముదిరాజ్ అసోసియేట్ ఎడిటర్ : కే రాజేంద్ర ప్రసాద్ పేజీలు : 08 వెల : 2 రూ/-

## ఫెడరల్ ఏజెన్సీలకు మంగళమే: మస్క్



ఫెడరల్ ఏజెన్సీలన్నింటినీ అమెరికా వదిలించుకోవాల్సిన సమయం వచ్చేసిందని టెక్ దిగ్గజం, డోజ్ సారథి ఎలన్ మస్క్ స్పష్టం చేశారు.

వాషింగ్టన్: ఫెడరల్ ఏజెన్సీలన్నింటినీ అమెరికా వదిలించుకోవాల్సిన సమయం వచ్చేసిందని టెక్ దిగ్గజం, డోజ్ సారథి ఎలన్ మస్క్ గురువారం స్పష్టం చేశారు. ప్రభుత్వ పనితీరును సమూలంగా పునర్ వ్యవస్థీకరించడంలో భాగంగా ఈ చర్య తప్పదన్నారు. దుబాయ్‌లో జరిగిన మిగతా 2లో

## ఇంకా ముందుగానే భూమ్మీదకు సునీతా విలియమ్స్!



భారత సంతతికి చెందిన నాసా వ్యోమగామి సునీతా విలియమ్స్ మరింత ముందుగానే భూమ్మీదకు రానున్నారా?.

భారత సంతతికి చెందిన నాసా వ్యోమగామి సునీతా విలియమ్స్ మరింత ముందుగానే భూమ్మీదకు రానున్నారా?. మరో వ్యోమగామి బుచ్ విల్‌మోర్‌తో ఎనిమిది నెలలుగా ఇంటర్నేషనల్ స్పేస్ స్టేషన్‌లోనే చిక్కుకుపోయిన ఆమెను వెనక్కి రప్పించే ప్రక్రియ మరింత వేగవంతం కానుందా?.. అసలు మేటర్ ఏంటంటే..మార్చి నెలాఖరులో లేదంటే మిగతా 2లో

### పదవిని కాపాడుకోవడం కోసం రేవంత్ రెడ్డి

## మోదీ కులంపై మాట్లాడారు



- రేవంత్ రెడ్డి అన్నింటా విఫలమయ్యారని విమర్శ
- రాహుల్ గాంధీ మాట్లాడినట్లుగానే రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారని విమర్శ
- రాహుల్ గాంధీ కన్వర్టెడ్ హిందూ అని చురక

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాహుల్ గాంధీ మెప్పు కోసం, తన పదవిని కాపాడుకోవడం కోసం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కులంపై వ్యాఖ్యలు చేశారని మిగతా 2లో

### తెలంగాణ ఆడబిడ్డలారా.. ఈ తెలివితక్కువ

## కాంగ్రెస్ సర్కారుతో జెర పైలం

**దార్శనికుడిగా, వైతాళికుడిగా.. ప్రజల హృదయాల్లో సజీవంగా నిలిచిపోయిన సేవాలాల్ మహారాజ్**

వ్యవసాయరంగంలో సంతోషం ఆనవాళ్లు చెరిపేసి, సమైక్యరాష్ట్రంలో పీడించిన సంక్షోభం ఆనవాళ్లను తెలంగాణ నేలపై మళ్లీ తెస్తామంటే రైతాంగం సహించదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు.

నిన్న గేటు ఎత్తుకెళ్లారు, నేడు స్టార్టర్లు పీక్కెళ్లారు, ఇక రేపు పుస్తెలతాళ్లు లాక్కెళతారా అని నిలదీశారు.

బంజారాల్లో సామాజిక, సాంస్కృతిక, ఆధ్యాత్మిక చైతన్యాన్ని, దేశభక్తిని నింపిన మహనీయుడు సంత్ సేవాలాల్ మహారాజ్ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు.

ఆత్మగౌరవంతో బతికే అన్నదాతలపై ఈ వరుస దాష్టీకాలేంటని, మీరు చేసిన పాపాలకు బక్కచిక్కిన రైతులపై ఈ దుర్మార్గాలేంటని ప్రశ్నించారు.

వీరుడిగా, సంఘసంస్కర్తగా, దార్శనికుడిగా, వైతాళికుడిగా ప్రజల హృదయాల్లో సజీవంగా నిలిచిపోయిన సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించారు.



హైదరాబాద్: వ్యవసాయరంగంలో సంతోషం ఆనవాళ్లు చెరిపేసి, సమైక్యరాష్ట్రంలో పీడించిన సంక్షోభం ఆనవాళ్లను తెలంగాణ నేలపై మళ్లీ తెస్తామంటే మిగతా 2లో

### వచ్చే ఎన్నికల్లో 300 ఎంపీ సీట్లతో

## ప్రజలు రాహుల్‌ను ప్రధానిని చేస్తారు



- తెలంగాణ బీజేపీ ఎంపీలూ.. హైదరాబాద్‌కు ఐటీఐఆర్ తీసుకురండి
- యూపీఏ హయాంలో ఐఐటీ మంజూరు
- అప్పుడు నాకు ఐఐటీ ఫుల్ ఫామ్ తెలియదు
- దాన్ని సంగారెడ్డిలో పెట్టాలనుకుంటున్నట్లు వైఎసఆర్ చెప్పారు
- ప్రకటన పది రోజులు ఆపుతా.. చుట్టూతా భూమి కొనుక్కోమనీ చెప్పారు మిగతా 2లో

## ఈరోజు వంశీ లోపలకు వెళ్లాడు... రేపు కొడాలి నాని వెళతాడు



- చేసిన తప్పు నుంచి ఎవరూ తప్పించుకోలేరన్న చింతమనేని
- ఆంబోతులా రంకెలు వేయొద్దని అంబటికి హితవు
- అబ్బయ్య చౌదరి కావాలనే తనతో గొడవ పెట్టుకున్నాడని మండిపాటు

వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ అరెస్ట్ పై దెందులూరు టీడీపీ ఎమ్మెల్యే మిగతా 2లో

తమిళనాడు మురుగన్ ఆలయాన్ని సందర్శించిన పవన్ కళ్యాణ్

తిరుపరకుండ్రం మురుగన్, మధుర మీనాక్షి సేవలో పవన్ కళ్యాణ్.... ఫొటోలు ఇవిగో!

దక్షిణ భారతదేశ ఆలయాలను సందర్శిస్తున్న పవన్

మధురైన సమీపంలోని తిరుపరకుండ్రం క్షేత్ర సందర్శన

ఆలయంలో జనసేనాని ప్రత్యేక పూజలు

మధుర మీనాక్షి అమ్మవారికి సారె, చీర సమర్పణ

మురుగన్ దర్శనం అనంతరంపవన్ కళ్యాణ్ ఆలయ ఆవరణలో మీడియాతో మాట్లాడారు.

ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ దక్షిణ భారత ఆలయాల సందర్శన లో భాగంగా శనివారం ఉదయం తమిళనాడు రాష్ట్రం పాలముదిరచోలైలోని సోలమలై మురుగన్ ఆలయం ను దర్శించుకున్నారు.

### తిరుత్తణి ఆలయ సందర్శనతో

## పూర్తయిన పవన్ యాత్ర

**షష్ట షణ్ముఖ ఆలయ యాత్ర పూర్తి చేసుకున్న పవన్ కళ్యాణ్**

**దక్షిణ భారతదేశంలో పవన్ కళ్యాణ్ ఆధ్యాత్మిక పర్యటన**

**6 సుప్రసిద్ధ ఆలయాల సందర్శన**



ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ దక్షిణ భారత ఆలయాల సందర్శన లో భాగంగా శనివారం ఉదయం తమిళనాడు రాష్ట్రం పాలముదిర చోలైలోని సోలమలై మురుగన్ ఆలయం ను దర్శించుకున్నారు.కుమారుడు అకీరానందన్ తో కలిసి ఆయన స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో జరుగుతున్న స్కంద శాస్త్రి కవచం, తిరుప్పుకల్ పారాయణంలో ఎంతో భక్తి శ్రద్ధలతో పాల్గొన్నారు. పవన్ కళ్యాణ్ వెంట అకీరా నందన్, టీటీడీ బోర్డు సభ్యుడు శ్రీ ఆనంద్ సాయి ఉన్నారు

తిరుత్తణి దర్శనంతో యాత్ర పూర్తి

మురుగన్ దర్శనం అనంతరంపవన్ కళ్యాణ్ మిగతా 2లో

### మీది వృత్తి కాదు..

## సామాజిక బాధ్యత

**అన్ని ఆధారాలతోనే వంశీని అరెస్ట్ చేశారు**

**వంశీ అరెస్ట్ సక్రమమే అన్న అనిత**

**ఆయన అరెస్ట్ విషయంలో కర్మ సిద్ధాంతం కనిపిస్తోందని వ్యాఖ్య**

**మహిళలను అవమానించిన రాజ్యాలు కూలిపోయాయన్న సవిత**

**సమాజానికి ధైర్యమిచ్చే వారు పోలీసులు, ప్రజలకు న్యాయం చేసే వారు న్యాయవాదులు అని హోంమంత్రి వంగలపూడి అనిత పేర్కొన్నారు.**




సమాజానికి ధైర్యమిచ్చే వారు పోలీసులు, ప్రజలకు న్యాయం చేసే వారు న్యాయవాదులు అని హోంమంత్రి వంగలపూడి అనిత పేర్కొన్నారు. మీది వృత్తి కాదు..సామాజిక బాధ్యత అని గుర్తు చేశారు. విజయవాడ జీఆర్టీ హెరిటేజ్ వేదికగా ప్రాసిక్యూషన్ డైరెక్టరేట్ ఆధ్వర్యంలో జరిగిన అవగాహన సదస్సులో న్యాయవిచారణలో కీలకమైన డిజిటల్ ఎవిడెన్స్ పాత్రపై అనిత మాట్లాడారు. ఎంతటివారైనా కోర్టుకు వస్తే మిగతా 2లో

## కూటమిలో విబేధాల ప్రచారంపై మంత్రి సత్యకుమార్ స్పందన



- కూటమిలో విబేధాల ప్రచారంపై మంత్రి సత్యకుమార్ యాదవ్ స్పందించారు.
- కూటమి నేతల మధ్య దూరం అనేది దుష్ప్రచారం మాత్రమే అని స్పష్టం చేశారు.
- ధర్మవరంలో కూటమి మధ్య విబేధాలు అసలే లేవని తామంతా కలిసే పని చేస్తున్నామని వెల్లడించారు.

అనంతపురం: కూటమిలో విబేధాల ప్రచారంపై మంత్రి

### డిఫాల్టర్లకు కోట్లు ఇస్తున్నారు..

## రైతులకు రుణాలివ్వరా?

**రైతులకు నాబార్డ్ విరివిగా రుణాలు ఇవ్వాలి**

అన్నదాతలు సకాలంలో చెల్లించకపోతే ప్రహరీ గేట్లు ఊడదీసుకొని పోతారా?

ఇదెక్కడి విధానం?: మంత్రి తుమ్మల

రైతులకు పంట రుణాలు ఇవ్వడంలో బ్యాంకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విమర్శించారు.



హైదరాబాద్, : రైతులకు పంట రుణాలు ఇవ్వడంలో బ్యాంకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని మిగతా 2లో

## పోలీసుల దన్నుతో 'టీడీపీ' అరాచకాలు

**పార్టీ మారకపోతే అంతుచూస్తామని బెదిరిస్తున్నారు**

పిడుగురాళ్ల మున్సిపాలిటీకి వైస్ చైర్మన్ ఎన్నిక నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ పోలీసుల దన్నుతో అరాచకాలకు పాల్పడుతోందని వైఎస్సార్‌సీపీ మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి మండిపడ్డారు.

వైఎస్సార్‌సీపీ కౌన్సిలర్లను కిడ్నాప్ చేయడం, బెదిరించడం ద్వారా ఈనెల 17న జరగబోయే ఉప ఎన్నికను అపహాస్యం చేసేలా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.



పల్నాడు జిల్లా: పిడుగురాళ్ల మున్సిపాలిటీకి వైస్ చైర్మన్ ఎన్నిక నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ పోలీసుల దన్నుతో అరాచకాలకు పాల్పడుతోందని వైఎస్సార్‌సీపీ మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి మండిపడ్డారు. నరసరావుపేట శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ కౌన్సిలర్లను కిడ్నాప్ చేయడం, బెదిరించడం ద్వారా మిగతా 2లో

# ఫెడరల్ ఏజెన్సీలకు మంగళమే: మస్క్

వరల్డ్ గవర్నమెంట్స్ సమ్మిట్‌లో ఆయన వర్చువల్‌గా మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన 'టెక్ సపోర్ట్'అని ముద్రించిన నల్ల టీషర్టు ధరించి కన్పించారు. "ప్రజాపాలన స్థానంలో ఉద్యోగస్వామ్యం (బ్యూరోక్రసీ) పాలన నడుస్తోంది. ఈ వ్యవస్థ ప్రజాస్వామ్యాన్నే మించిపోయింది"అంటూ ఆక్షేపించారు. ఫెడరల్ ఏజెన్సీలు సాధారణంగా నిర్దిష్ట ప్రయోజనం నిమిత్తం అమెరికా ప్రభుత్వం ఏర్పాటు చేసే కేంద్ర ప్రభుత్వ సంస్థలు. అంతరిక్ష సంస్థ నాసాతో పాటు న్యాయ శాఖ వంటివి కూడా ఇలా ఏర్పాటు చేసినవే కావడం విశేషం! వృథా ఖర్చుల తగ్గింపు, సామర్థ్య పెంపు కోసం ఏజెన్సీల సామూహిక మూసివేతలు తప్పవని మస్క్ తాజా ప్రసంగంలో స్పష్టం చేశారు. "పరిస్థితి చేయి దాటిపోయింది. ఇప్పుడిక ఈ ఏజెన్సీల్లో చాలావాటిని పక్కన పెట్టినా పెద్దగా ఒరిగేదేమీ ఉండబోదు. మెరుగైన ఫలితాలు కనిపించాలంటే వాటిని మొత్తంగా తొలగించాల్సిందే. ఎందుకంటే కలుపును కూకటివేళ్లతో సహా తొలగించకపోతే మళ్లీ మళ్లీ పుట్టుకొస్తూనే ఉంటుంది"అని వ్యాఖ్యానించారు. అమెరికా ఇతర దేశాల వ్యవహారాల్లో మితిమీరి జోక్యం చేసుకోకుండా సొంత వ్యవహారాలపై దృష్టి పెట్టాలని మస్క్ వాదిస్తున్నారు. ఆ దిశగా మొత్తంగా అమెరికా విదేశాంగ విధానంలోనే భారీగా మార్పుచేర్పులు తెచ్చేందుకు మస్క్ తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు.

## ఇంకా ముందుగానే భూమ్మీదకు సునీతా విలియమ్స్!

ఏప్రిల్ మొదటి వారంలో క్రూ-10 మిషన్ నిర్వహించాలని నాసా భావించింది. ఈ మిషన్‌లో భాగంగా నలుగురు వ్యోమగాములను స్పేస్‌ఎక్స్ ఫాల్కన్ రాకెట్ ద్వారా ఐఎస్ఎస్‌కు పంపాలనుకుంది. అయితే ఈ ప్రయోగంలోనే సునీత, విల్‌మోర్‌లను తిరిగి భూమ్మీదకు రప్పించేందుకు స్పేస్‌ఎక్స్‌కు చెందిన డ్రాగన్ క్యాప్సూల్ 'ఎండేవర్'ను వినియోగించబోతోంది. తొలుత మార్చి 25వ తేదీన ఈ ప్రయోగాన్ని షెడ్యూల్ చేయగా ఇప్పుడది ముందుకు జరిగింది. మార్చి 12వ తేదీనే ఈ ప్రయోగం నిర్వహించబోతున్నారని నాసా(%చీూూూూ%) ధృవీకరించింది. ఈ కొత్త టీం అక్కడికి చేరుకోగానే.. -క్రూ-9లో వెళ్లిన సునీతా విలియమ్స్, విల్‌మోర్‌లు రిలీవ్ అవుతారు. అలా డ్రాగన్ క్యాప్సూల్ ఎండేవర్ ద్వారా ఇద్దరు భూమ్మీదకు రావడానికి మార్గం సుగమం అవడమే కాకుండా ఐఎస్ఎస్ నిర్వహణ కూడా నిలిచిపోకుండా ఉండగలుగుతుందన్నమాట. అన్ని అనుకున్నట్లు జరిగితే.. మార్చి 19వ తేదీన సునీత, విల్‌మోర్‌లు భూమ్మీద అడుగుపెట్టే అవకాశాలున్నాయి .ఇక క్రూ-10లో వెళ్లే నలుగురు వోమగాములు 150 రోజుల తర్వాత అంటే ఈ జులైలో స్పేస్ ఎక్స్‌కే చెందిన ఎండూరెన్స్ క్యాప్సూల్ ద్వారా భూమ్మీదకు చేరుకుంటారు. కిందటి ఏడాది జూన్‌లో బోయింగ్ స్టార్‌లైనర్ ద్వారా క్రూ-9 మిషన్‌లో భాగంగా సునీత సహా నలుగురు వ్యోమగాములు ఐఎస్ఎస్‌కు చేరుకున్నారు. అయితే.. స్పేస్‌క్రాఫ్ట్‌లో సాంకేతిక సమస్య తలెత్తడంతో ఇద్దరు వోమగాములు నిక్ హేగ్, అలెగ్జాండర్ గోర్బునోవ్‌లు మాత్రమే తిరిగి భూమ్మీదకు వచ్చారు. దీంతో అప్పటి నుంచి సునీత, విల్‌మోర్‌లు స్పేస్ స్టేషన్‌లోనే ఉండిపోయారు.

# ఈరోజు వంశీ లోపలకు వెళ్లాడు... రేపు కొడాలి నాని వెళతాడు

చింతమనేని ప్రభాకర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈరోజు వంశీ లోపలకు వెళ్లాడని, రేపు కొడాలి నాని వెళతాడని, ఎల్లుండి మరో నేత వెళతాడని అన్నారు. గన్నవరంతో పాటు గుడివాడ, మచిలీపట్నం ఇలా అనేక నియోజకవర్గాల్లో తప్పులు చేశారని... వారి సంగతి ఎప్పుడు తేలుస్తారని ప్రజలు అడుగుతున్నారని చెప్పారు. వంశీ తప్పు చేయకుండానే గన్నవరం టీడీపీ కార్యాలయం ధ్వంసం అయిందా? అని చింతమనేని ప్రశ్నించారు. కొంచెం ఆలస్యం కావచ్చేమో కానీ... చేసిన తప్పు నుంచి ఎవరూ తప్పించుకోలేరని అన్నారు. కక్ష సాధింపులు, అధికార దుర్వినియోగం వైసీపీ నేతలకే సాధ్యమని చెప్పారు. మాజీ మంత్రి అంబటి రాంబాబు పగటిపూట రాంబాబు అని... రాత్రిళ్లు కాంబాబు అని విమర్శించారు. గంటా, అరగంటా అంటూ మాట్లాడే అంబటి తన గురించి సర్టిఫికెట్ ఇస్తాడా? అని మండిపడ్డారు. ఆంబోతులా రంకెలు వేయడం మానుకోవాలని హితవు పలికారు. వైసీపీ మాజీ ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి పేరుకే సాఫ్ట్ వేర్ ఇంజినీర్ అని... మనిషి మటుకు హార్డ్ వేర్ అని అన్నారు. కావాలనే తనతో గొడవ పెట్టుకున్నాడని మండిపడ్డారు. కోడెల శివప్రసాదరావు కుటుంబ సభ్యులతో మాట్లాడతానని... ఆయన చావుకు కారణమైన వారిపై చర్యలకు కేసు పెడతానని చెప్పారు. కోడెల చావుకు కారణమైన జగన్, అంబటిలపై ఇప్పటికైనా 306 సెక్షన్ కింద కేసు పెట్టాలని అన్నారు.

## కూటమిలో విబేధాల ప్రచారంపై మంత్రి సత్యకుమార్ స్పందన

శనివారం మీడియాతో మాట్లాడుతూ.. కూటమి నేతల మధ్య దూరం అనేది దుష్ప్రచారం మాత్రమే అని స్పష్టం చేశారు. ధర్మవరంలో కూటమి మధ్య విబేధాలు అసలే లేవని తామంతా కలిసే పని చేస్తున్నామని వెల్లడించారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నేతృత్వంలోనే అన్ని నిర్ణయాలు తీసుకుంటున్నామన్నారు. పవన్ కళ్యాణ్ కోసం సీఎం చంద్రబాబు ఫోన్‌లో సంప్రదించాలని చూశారని తెలిపారు. పవన్ కళ్యాణ్ ముందస్తు ప్రణాళిక ప్రకారం యాత్రకు వెళ్లారన్నారు. ఒక్కోసారి కేబినెట్ మీటింగ్‌లకు తాము కూడా వెళ్లలేకపోవచ్చని.. అంత మాత్రన విబేధాలు ఉన్నాయనడం సరికాదన్నారు.

ఆందోళన వద్దు...

జీబీఎస్ వైరస్‌పై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వెల్లడించారు. కేవలం 17 కేసులు మాత్రమే నమోదయ్యాయన్నారు. మరణాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉన్నామని.. వ్యాక్సిన్‌ను అందుబాటులోకి తీసుకొస్తున్నామని చెప్పారు. బర్డ్ ఫ్లూ ఎక్కడా మనుషులకు సంక్రమించలేదని.. చికెన్ విషయంలో ఇప్పటికే మంత్రి అచ్చెన్నాయుడు క్లారిటీ ఇచ్చారని తెలిపారు.

వైద్యం కోసం లక్ష కోట్లు..

కేంద్ర బడ్జెట్ వికసిత్ భారత్ సాధన దిశగా ఉందన్నారు. వైద్య, ఆయుష్ మీద 12 శాతం నిధులు పెంచామన్నారు. వైద్యం కోసమే లక్ష కోట్లు బడ్జెట్‌లో కేటాయించారని అన్నారు. క్యాన్సర్‌కు సంబంధించిన 30 రకాల మందులపై జీఎస్టీ, ఇతర ట్యాక్సులు తగ్గించామన్నారు. 75 వేల మెడికల్ సీట్లు పెంచే దిశగా వెళ్తున్నామన్నారు. ఏపీకి పూర్తి స్థాయిలో న్యాయం జరుగుతోందని.. అన్ని వర్గాల అభ్యున్నతి కోసం బడ్జెట్‌లో కేటాయింపులు జరిగాయని మంత్రి సత్యకుమార్ వెల్లడించారు.

# పదవిని కాపాడుకోవడం కోసం రేవంత్ రెడ్డి మోదీ కులంపై మాట్లాడారు

తెలంగాణ బీజేపీ శాసనసభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. పాలనలో రేవంత్ విఫలమయ్యారని విమర్శించారు. ఈ మేరకు ఆయన ఓ వీడియోను విడుదల చేశారు.రేవంత్ రెడ్డి ఒక ఫ్రస్టేటెడ్ ముఖ్యమంత్రి అని ఎద్దేవా చేశారు. అన్నింటా విఫలమయ్యారు కాబట్టి ఉద్దేశపూర్వకంగా వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తున్నారని ఆరోపించారు. గతంలో రాహుల్ గాంధీ ఏవిధంగా మాట్లాడారో ఇప్పుడు రేవంత్ రెడ్డి అదే తరహాలో మాట్లాడుతున్నారని మండిపడ్డారు.ఒక బీసీ ప్రధాన మంత్రిగా పదేళ్లు ఉంటే చూసి ఓర్వలేకనే రేవంత్ రెడ్డి పిచ్చికూతలు కూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీది ఏ కులం, ఏ మతమో చెప్పాలన్నారు.రాహుల్ గాంధీ కన్వర్టెడ్ హిందువు కాదా? అని ప్రశ్నించారు. రాహుల్ గాంధీ అసలు మతం ఏమిటో చెప్పాలన్నారు. కన్వర్టెడ్ హిందువు అయిన రాహుల్ గాంధీ ఇదివరకు నరేంద్ర మోదీపై మాట్లాడారని, ఇప్పుడు రేవంత్ రెడ్డి అలాగే మాట్లాడుతున్నారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి చరిత్రహీనుడిగా మిగిలిపోవడం ఖాయమన్నారు.

# వచ్చే ఎన్నికల్లో 300 ఎంపీ సీట్లతో ప్రజలు రాహుల్‌ను ప్రధానిని చేస్తారు

హైదరాబాద్ : వచ్చే ఎన్నికల్లో దేశ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి 300 ఎంపీ సీట్లు ఇచ్చి.. రాహుల్‌గాంధీని ప్రధానిని చేస్తారని టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు తూర్పు జగ్గారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఈ నాలుగేళ్లలో హైదరాబాద్‌కు ఐటీఐఆర్ తీసుకురావాలంటూ తెలంగా ణ బీజేపీ ఎంపీలకు సూచించారు. వారు తేలే ని పక్షంలో రాహుల్‌గాంధీ ప్రధాని అయ్యాక తానే అడిగి తీసుకువస్తానన్నారు. గాంధీభవన్‌లో శుక్రవారం మీడియా సమావేశంలో జగ్గారెడ్డి మాట్లాడుతూ తాను బీజేపీ ఎంపీ రఘునందన్‌రావు అంత చదువుకోలేదని, ఐటీఐఆర్ ఫుల్ ఫామ్ కూడా తనకు తెలియదన్నారు. కానీ ఐటీఐఆర్ వల్ల రాష్ట్రానికి కలిగే లాభం మాత్రం తెలుసునన్నారు. "యూపీఏ హయాంలో తెలంగాణకు ఐఐటీ మంజూరైంది. దాన్ని హైదరాబాద్ పరిసర ప్రాంతా ల్లో పెట్టాలంటున్నారంటూ అప్పటి సీఎం వైఎసఆర్.. నన్ను అసెంబ్లీలోని తన చాంబర్‌కు పిలిపించుకుని చెప్పారు. మంజూరైన ఐఐటీని సంగారెడ్డిలో పెట్టాలనుకుంటున్నాననీ అన్నారు. వా స్తవానికి ఆ రోజున నాకు ఐఐటీ అంటే ఏంటో తెలియదు. కానీ సీఎం అడిగాడంటే ప్రధానమైందని అని భావించి వెంటనే ఓకే చెప్పా" అని వెల్లడించా రు. నాడు బీఆర్ఎస్ తరఫున ఎమ్మెల్యేగా ఉన్న తన కు.. కందిలో ఐఐటీ ఇచ్చారని గుర్తు చేసుకున్నారు.

## డిఫాల్టర్లకు కోట్లు ఇస్తున్నారు.. రైతులకు రుణాలివ్వరా?

వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విమర్శించారు. అప్పులు చెల్లించని డిఫాల్టర్లకు బ్యాంకులు కోట్లలో రుణాలు ఇస్తున్నారని, రైతులు సకాలంలో రుణాలు చెల్లించకపోతే ఇంటి ప్రహరీ గేట్లను ఊడదీసుకొని పోతున్నారని.. ఇదెక్కడి విధానం? అని ప్రశ్నించారు. శుక్రవారం హైదరాబాద్‌లో నాబార్డు రాష్ట్ర రుణ ప్రణాళిక సదస్సు జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, నాబార్డు సీజీఎం ఉదయ భాస్కర్, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తుమ్మల మాట్లాడారు. రైతులకు రుణాలివ్వడంలో మానవీయ కోణంలో వ్యవహరించాలని, వారికి విరివిగా రుణాలివ్వాలని బ్యాంకర్లకు సూచించారు. కోతుల మందలు పంటలపై విరుచుకుపడుతుండటంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, కోతుల బెడద తప్పేందుకు సోలార్ ఫెన్సింగ్ విధానం మేలు అని.. ఇందుకు రుణాలిచ్చేందుకు బ్యాంకర్లు ముందుకురావాలన్నారు. అనంతరం భట్టి మాట్లాడారు. రైతులకు విరివిగా రుణాలు ఇవ్వాలని బ్యాంకర్లకు సూచించారు. రాష్ట్రంలో మామిడి, పసుపు, మిర్చి, చిరుధాన్యాలు ఎక్కువగా సాగవుతాయని, వీటి కోసం కోల్డ్ స్టోరేజీలను ఏర్పాటు చేసుకునేందుకు హైదరాబాద్ శివారు గ్రామాల్లో పూలసాగును ప్రోత్సహించేందుకు రుణం అందించాలని నాబార్డుకు సూచించారు. రాష్ట్రంలో 29 లక్షల

# తిరుత్తణి ఆలయ సందర్శనతో పూర్తయిన పవన్ యాత్ర

ఆలయ ఆవరణలో మీడియాతో మాట్లాడారు. షష్ట షణ్ముఖ యాత్రలో భాగంగా ఇప్పటివరకు అయిదు సుబ్రహ్మణ్య స్వామి వారి దేవాలయాల దర్శనం పూర్తయిందని, సాయంత్రం తిరుత్తణిలోని శ్రీ సుబ్రహ్మణ్య స్వామి వారి క్షేత్ర సందర్శనతో షణ్ముఖ యాత్ర పూర్తవుతుందని చెప్పారు.

### పారిశుద్ధ్య కార్మికులతో కాసేపు...

మురుగన్ దర్శనం అనంతరం బయలుదేరిన పవన్ కళ్యాణ్ ఆలయ పారిశుద్ధ్య కార్మికులను చూసి తన కాన్వాయ్ ను ఆపి వారితో కాసేపు ముచ్చటించారు. వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. వారితో సెల్ఫీలు దిగి ఆర్థిక సాయం అందించారు. అంతకుముందు తమిళనాడు పర్యటనలో మధుర మీనాక్షి అమ్మవారిని, సోమసుందరేశ్వరుడిని దర్శించుకుని చీరసారెలు, ఫల పుష్పాలు సమర్పించారు.సనాతన ధర్మ పరిరక్షణలో భాగంగా దక్షిణ భారత దేశంలోని ఆలయాల సందర్శన చేపట్టిక పవన్ కళ్యాణ్ కేరళలోని ఆలయాలను సందర్శన అనంతరం తమిళనాడులోని ఆలయాలను పవన్ సందర్శిస్తున్నారు. తమిళనాడులోని పళని మురుగన్ ఆలయాన్ని, తిరుప్పరకుండ్రంలో ఉన్న శ్రీ మురుగన్ స్వామి ఆలయాన్ని, వేద పాఠశాలను సందర్శించారు. తమిళనాడులోని తంజావూరు, కుంభకోణం, తిరుచ్చెందూర్ ఆలయాలను సందర్శించారు.ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దక్షిణ భారతదేశ ఆధ్యాత్మిక పర్యటన ముగిసింది. తమిళనాడులోని తిరుత్తణి క్షేత్ర సందర్శనతో పవన్ కళ్యాణ్ చేపట్టిన షష్ట షణ్ముఖ యాత్ర ముగిసింది. ఈ ఉదయం మధురై జిల్లాలో అళగర్ కొండల్లో కొలువైన అరుల్మిగు సోలైమలై మురుగన్ ఆలయాన్ని పవన్ కళ్యాణ్ సందర్శించారు. ఆలయ అధికారులు, అర్చకులు పవన్ ను పూలమాలలు, శాలువాతో సత్కరించి పూర్ణకుంభ స్వాగతం పలికారు. ఆలయ సంప్రదాయానికి అనుగుణంగా మురుగన్ కు పవన్ కళ్యాణ్ ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయంలో జరుగుతున్న స్కంద షష్టి కవచం, తిరుప్పుకల్ పారాయణంలో ఎంతో భక్తి శ్రద్ధలతో పాల్గొన్నారు. పవన్ కళ్యాణ్ ఆయన తనయుడు అకీరా నందన్, మిత్రుడు టీటీడీ బోర్డు సభ్యుడు ఆనంద్ సాయి ఉన్నారు. అరుల్మిగు సోలైమలై ఆలయ సందర్శన అనంతరం పవన్ కళ్యాణ్ తిరుత్తణి ఆలయానికి తరలి వెళ్లారు. ఇక్కడి సుబ్రహ్మణ్య స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ పర్యటనలో పవన్ వెంట తిరుపతి జనసేన ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసలు కూడా ఉన్నారు. షష్ట షణ్ముఖ యాత్రలో పవన్ కళ్యాణ్ మొత్తం 6 సుప్రసిద్ధ పుణ్యక్షేత్రాలను దర్శించుకున్నారు. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దక్షిణ భారతదేశ దేవాలయాల పర్యటనలో భాగంగా షష్ట షణ్ముఖ క్షేత్రాల సందర్శనకు శ్రీకారం చుట్టిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా ఇవాళ సాయంత్రం మధురై సమీపంలోని తిరుపరంకుండ్రం శ్రీ మురుగన్ స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు పవన్ కళ్యాణ్ కు సంప్రదాయబద్దంగా స్వాగతం పలికి స్వామివారి దర్శనానికి తీసుకువెళ్లారు. ఆలయంలో పవన్ ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు స్వామివారి విశిష్టతను ఆయనకు వివరించారు. ఈ సందర్భంగా శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్య స్వామి వారికి మొకరిల్లి పవన్ కళ్యాణ్ మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయంలో ఉన్న శివ, వైష్ణవ ఆలయాలను దర్శించుకుని పూజలు చేసి దైవాశీస్సులు అందుకున్నారు. అనంతరం ఆలయం లోపలే ఉన్న వేద పాఠశాలను సందర్శించారు. పవన్ కు చిన్నారులు వేదపఠనం చేసి స్వాగతం పలికారు. అనంతరం సంప్రదాయ రీతిలో ఆయనను వేద పండితులు ఆశీర్వదించి సత్కరించారు. తిరుపరకుండ్రం మురుగన్ ఆలయ సందర్శన అనంతరం పవన్ మధుర మీనాక్షి అమ్మవారిని దర్శించుకున్నారు. పవన్ మొక్కులో భాగంగా అమ్మవారికి సారె, చీరను, పుష్పాలు, ఫలాలను సమర్పించారు. అనంతరం పవన్ కళ్యాణ్ తో ఆలయ రుత్విక్కులు ప్రత్యేక పూజలు చేయించారు. ఆలయంలోనే కూర్చుని పవన్ పరాశక్తి పారాయణం చేశారు. అనంతరం శ్రీ సోమ సుందరేశ్వర స్వామి వారిని దర్శించుకుని పట్టు వస్త్రాలు సమర్పించారు. శ్రీ సోమ సుందరేశ్వరునికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ పర్యటనలో పవన్ వెంట ఆయన తనయుడు అకీరా నందన్, సన్నిహితుడు, టీటీడీ బోర్డు సభ్యుడు ఆనంద సాయి ఉన్నారు.జలవిహార్‌లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ముఖ్యమంత్రి మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమంపై సమగ్రమైన పుస్తకాలు రావాలని ఆయన అన్నారు.తెలంగాణ ఉద్యమంలో దేవేందర్ గౌడ్ ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్నారని వ్యాఖ్యానించారు . ఆయన తన రాజకీయ జీవితాన్ని పణంగా పెట్టి ఉద్యమంలో పాల్గొన్నారని తెలిపారు. గోదావరి జలాలు తెలంగాణలో పారించేందుకు ఆయన ఉద్యమించారని గుర్తు చేశారు. ఉద్యమం సమయంలో ప్రజలంతా 'టీజీ' అని రాసుకున్నారని, అందుకే 'టీఎస్'గా ఉన్న పేరును 'టీజీ'కి మార్చామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.నేను ఆఖరి 'రెడ్డి' ముఖ్యమంత్రిని అయినా ఫర్వాలేదని, కానీ తమ నాయకుడు రాహుల్ గాంధీ ఇచ్చిన మాటను నిలబెట్టేందుకు క్రమశిక్షణ కలిగిన ముఖ్యమంత్రిగా బాధ్యతను తీసుకున్నానని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కుల గణన సందర్భంగా కులాల లెక్కలను పక్కాగా తేల్చామని, మా నాయకుడి ఆదర్శాన్ని నిలబెట్టేందుకు నేను కార్యకర్తగా మిగిలేందుకు కూడా సిద్ధమేనని వ్యాఖ్యానించారు.హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో నిర్వహించిన కుల గణన, ఎస్సీ వర్గీకరణపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌లో ముఖ్యమంత్రి మాట్లాడుతూ, నా కోసమో, నా పదవి కోసమో కుల గణన చేయలేదన్నారు. కులాల లెక్కలను పక్కాగా తేల్చామని ఆయన అన్నారు. ఇదీ తన నిబద్ధత అన్నారు. కొందరు ఆరోపిస్తున్నట్లుగా కుల గణనలో ఎలాంటి పొరపాటు జరగలేదన్నారు. కుల గణన సర్వేను తప్పుబడితే బీసీలు శాశ్వతంగా నష్టపోతారని ఆందోళన వ్యక్తం చేశారు.దేశవ్యాప్తంగా కుల గణన జరగాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీని తమ పార్టీ నాయకుడు రాహుల్ గాంధీ పార్లమెంటులో నిలదీశారని ఆయన అన్నారు. కుల గణన సర్వే జరగకూడదని మోదీ, కేసీఆర్ కలిసి కుట్ర చేస్తున్నారని ధ్వజమెత్తారు. మోదీ పుట్టుకతో బీసీ కులస్థుడు కాదని, ఆయన ముఖ్యమంత్రి అయ్యాక గుజరాత్‌లో తన కులాన్ని బీసీలోకి తీసుకువచ్చారని ఆయన అన్నారు. మోదీ పేరుకే బీసీ అని, వ్యక్తిత్వం మాత్రం అగ్ర కులమే అని విమర్శించారు.కుల గణన జరిగితే చట్ట ప్రకారం రిజర్వేషన్లు సాధించుకోవచ్చని అన్నారు. అధికారిక లెక్కలు ఉంటే బీసీల రిజర్వేషన్లు పెంచాలని సుప్రీంకోర్టు కూడా చెప్పవచ్చని అన్నారు. కుల గణన సర్వే రెండో విడత అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావు ఇళ్ల ముందు మేలుకొలుపు డప్పు కొట్టాలని బీసీ సంఘాలకు పిలుపునిచ్చారు. సర్వేలో పాల్గొనకపోతే సామాజిక బహిష్కరణే శిక్ష అన్నారు.తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణానికి స్థలాలను వీలైనంత త్వరగా గుర్తించాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లాల కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు విద్యాశాఖ అధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు.పాఠశాలల కోసం స్థలాల ఏర్పాటుపై ఆరా తీశారు. నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేయాలని సూచించారు. స్థలాలు కేటాయించిన వెంటనే అనుమతులకు సంబంధించిన పనులను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. పాఠశాలలకు కేటాయించిన స్థలాలు అనువుగా ఉన్నాయో లేదో పరిశీలించాలని, అధికారులను ఆదేశించారు. అనువుగా లేనిచోట ప్రత్యామ్నాయ స్థలాలను చూడాలని అధికారులను ఆదేశించారు. వారం రోజుల్లో దీనిపై నివేదిక ఇవ్వాలని కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. 105 స్థానాల్లో రెండేళ్లలో పనులు పూర్తయ్యేలా చూడాలన్నారు. చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయంలో విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా అన్ని వసతులు కల్పించాలని అధికారులకు ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారు. ఈ విశ్వవిద్యాలయం అభివృద్ధి కోసం నిధులు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన తెలిపారు.రాష్ట్రంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల (సమీకృత గురుకుల పాఠశాల)ను రెండేళ్లలో పూర్తిచేసేలా లక్ష్యాన్ని నిర్దేశించుకున్నామని తెలిపారు.

# మీది వృత్తి కాదు.. సామాజిక బాధ్యత




చేతులు కట్టుకుని నిల్చునేంతటి గౌరవం న్యాయ వ్యవస్థకుందన్నారు. ఆధారాలిచ్చేది పోలీసులు.. శిక్షపడేలా చేయాల్సింది న్యాయమూర్తులు, న్యాయవాదులే అని గుర్తు చేశారు. న్యాయవాదులందరినీ ఒక చోట చేర్చి ఇలాంటి మంచి సదస్సు నిర్వహించడం సంతోషకరం అన్నారు. న్యాయవ్యవస్థల్లో మహిళలు ఎక్కువ ఉండడం శుభపరిణామం అని పేర్కొన్నారు. న్యాయవిచారణ వేగంగా పూర్తి చేసేందుకు ఇవాళ తొలి అడుగు పడిందన్నారు. పోలీస్, లాయర్ వృత్తిలోకి రావడం గొప్ప విషయం అని పేర్కొన్నారు. సైబర్ నేరాలు విపరీతంగా పెరుగుతున్నాయ్, దొంగలు ఇప్పుడు చాలా తెలివిమీరి పోయారు, నేరస్థులను పట్టుకోవడానికి మనం చాలా అప్ గ్రేడ్ అవ్వాలని సూచించారు. టెక్నాలజీ ఉపయోగించుకుని నేరాలను నియంత్రించాలన్నారు. ఆన్ లైన్ మోసాలపై ప్రజలకు అవగాహన కలిగించడం చాలా ముఖ్యం అని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు చిన్న విషయాలను కూడా చాలా జాగ్రత్తగా పరిశీలిస్తారని అన్నారు. పోలీస్, న్యాయ వ్యవస్థల సమన్వయంతో చాలా కేసులు చేధించ వచ్చున్నన్నారు. ఛార్జ్ షీట్, ఎఫ్ఐఆర్ నమోదైన నాటి నుంచి లీగల్ వ్యవస్థ సహకరించాలని సూచించారు.ఉయ్యాల్లో ఉన్న పసిపాపల మీద కూడా అత్యాచారాలు జరుగుతుండడం చాలా దిగ్భ్రాంతికరం అని అనిత ఆవేదన చెందారు. నేరస్థుడు దొరికినా చట్టప్రకారమే శిక్షించాల్సి రావడం వల్ల కేసు పూర్తయ్యేదాకా ప్రతి విషయం కీలకమే అని తెలిపారు. విజయనగరం జిల్లాలో రెండు కేసుల్లో నిందితులకు 6నెలలోపే శిక్ష వేయించామన్నారు. న్యాయవ్యవస్థకు అవసరమైన వనరులు, వసతుల కల్పనకు ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. దొంగతనాలు , నేరాల నియంత్రణకోసం సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవడం చాలా అవసరం అన్నారు.


ప్రోటోకాల్ లేకుండా ట్రాఫిక్ లో ప్రయాణించి ప్రజల కష్టాలను తెలుసుకునే ప్రయత్నం చేశా అని తెలిపారు.ఫాస్ట్ ట్రాక్, ప్రత్యేక కోర్టులు, పోస్కో కోర్టులు ఎన్నో ఉన్నాయి.. తొందరగా న్యాయం చేయడమే అసలైన న్యాయం అని అనిత పేర్కొన్నారు. బాధితులకు అండగా నిలవడానికి మనమందరం ఏకమవుదాం అని పిలుపునిచ్చారు.వైసీపీ నేత వల్లభనేని వంశీ అరెస్ట్ పై ఏపీ హోం మంత్రి వంగలపూడి అనిత స్పందిస్తూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. వంశీ అరెస్ట్ అక్రమమని వైసీపీ నేతలు ఆందోళన చేస్తున్నారని... వంశీ అరెస్ట్ సక్రమమేనని చెప్పారు. ఆయన అరెస్ట్ విషయంలో కర్మ సిద్ధాంతం కనిపిస్తోందని అన్నారు. అన్ని ఆధారాలతోనే వంశీని అరెస్ట్ చేశారని చెప్పారు. మంత్రి గుమ్మడి సంధ్యారాణి గన్ మ్యాన్ బ్యాగ్ (బ్యాగ్ లో 30 బుల్లెట్ల మేగజీన్ ఉంది) పోవడం దురదృష్టకరమని... ఆయన నిర్లక్ష్యం వల్లే బ్యాగ్ పోయిందని అనిత అన్నారు. ఈ అంశంపై శాఖాపరమైన విచారణ జరుగుతుందని చెప్పారు. మరో మంత్రి సవిత మాట్లాడుతూ... టీడీపీ పార్టీ కార్యాలయంపై దాడి చేయడం, కేసు పెట్టిన వ్యక్తిని బెదిరించడం, కిడ్నాప్ చేయడం వంటి చర్యలు దారుణమని అన్నారు. చంద్రబాబు భార్య భువనేశ్వరిని అసెంబ్లీలో అవమానించారని మండిపడ్డారు. ఆనాటి సీఎం జగన్ అసెంబ్లీలో పైశాచిక ఆనందం పొందారని మండిపడ్డారు. మహిళలను అవమానించిన రాజ్యాలు కూలిపోయాయని... దీనికి పురాణాలే సాక్ష్యమని చెప్పారు. తల్లిని, చెల్లిని వాడుకుని వదిలేశారని, బాబాయ్ పై గొడ్డలి వేటు వేశారని అన్నారు. అమరావతి మహిళలపై దాడులు చేయించారని మండిపడ్డారు.

## తెలంగాణ ఆడబిడ్డలారా.. ఈ తెలివితక్కువ

# కాంగ్రెస్ సర్కారుతో జెర పైలం

రైతాంగం సహించదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఆత్మగౌరవంతో బతికే అన్నదాతలపై ఈ వరుస దాష్టీకాలేంటని, మీరు చేసిన పాపాలకు బక్కచిక్కిన రైతులపై ఈ దుర్మార్గాలేంటని ప్రశ్నించారు. నిన్న గేటు ఎత్తుకెళ్లారు, నేడు స్టార్టర్లు పీక్కెళ్లారు, ఇక రేపు పుస్తెలతాళ్లు లాక్కెళతారా అని నిలదీశారు. తెలంగాణ ఆడబిడ్డలారా ఈ తెలివితక్కువ కాంగ్రెస్ సర్కారుతో జెర పైలంగా ఉండాలని సూచించారు. అప్పుల పాలైన అన్నదాతలపై ఇంత కక్ష ఎందుకని, కష్టాల్లో ఉన్న కర్షకులపై కాంగ్రెస్‌కు ఇంత కోపమా అంటూ ఎక్స్ వేదికగా ప్రశ్నించారు."నిన్న గేటు ఎత్తుకెళ్లారు, నేడు స్టార్టర్లు పీక్కెళ్లారు.. ఇక రేపు పుస్తెలతాళ్లు లాక్కెళతారా?. తెలంగాణ ఆడబిడ్డలారా.. ఈ తెలివితక్కువ కాంగ్రెస్ సర్కారుతో జెర పైలం. అప్పుల పాలైన అన్నదాతలపై ఇంత కక్షనా? కష్టాల్లో ఉన్న కర్షకులపై కాంగ్రెస్ కు ఇంత కోపమా??సాగు నీళ్లిచ్చే సోయి లేదు.. పంటలు ఎండుతున్నా పట్టింపు లేదు. కానీ.. రైతులు అష్టకష్టాలు పడుతుంటే వేధింపులా?. బీఆర్ఎస్ ప్రభుత్వం రద్దుచేసిన నీటితీరువాను.. ఐదేళ్ల తరువాత ఇప్పుడు వసూళ్లకు తెగబడతారా??. తెలంగాణ రైతులంటే అంత అలుసైపోయారా?. ఓట్లనాడు ప్రేమ ఒలకబోసి గద్దెనెక్కాక నరకం చూపిస్తారా??.2 లక్షల రుణమాఫీ సక్కగ చేయని సన్నాసులు ఇంత దారుణానికి ఒడిగడతారా??. రైతు భరోసాకు సవాలక్ష ఆంక్షలు పెట్టి.. రైతన్నను సంక్షోభంలోకి నెట్టింది మీరు కాదా??. పెట్టుబడి సాయాన్ని ఎగ్గొట్టి.. మళ్లీ అప్పులపాలయ్యేలా చేసిన పాపం మీది కాదా కాదా!!.ఆత్మగౌరవంతో బతికే అన్నదాతలపై ఈ వరుస దాష్టీకాలేంటి?. మీరు చేసిన పాపాలకు బక్కచిక్కిన రైతులపై ఈ దుర్మార్గాలేంటి?. వ్యవసాయరంగంలో సంతోషం ఆనవాళ్లు చెరిపేసి.. సమైక్యరాష్ట్రంలో పీడించిన సంక్షోభం ఆనవాళ్లను తెలంగాణ నేలపై మళ్లీ తెస్తామంటే రైతాంగం సహించదు. సంఘటితంగా పోరాడుతది..! సీఎంకు బుద్ధి చెబుతది..!!" అంటూ ట్వీట్ చేశారు.బంజారాల్లో సామాజిక, సాంస్కృతిక, ఆధ్యాత్మిక చైతన్యాన్ని, దేశభక్తిని నింపిన మహనీయుడు సంత్ సేవాలాల్ మహారాజ్ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. వీరుడిగా, సంఘసంస్కర్తగా, దార్శనికుడిగా, వైతాళికుడిగా ప్రజల హృదయాల్లో సజీవంగా నిలిచిపోయిన సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించారు.తండాలను గ్రామ పంచాయితీలుగా చేసి సంత్ సేవాలాల్ మహారాజ్ కలలుగన్న తండా రాజ్యాన్ని కేసీఆర్ నిజం చేశారని తెలిపారు. భారతదేశ ప్రజల కోసం తన జీవితాన్ని ధారబోసిన సేవాలాల్ మహారాజ్ సేవలను గుర్తిస్తూ.. హైదరాబాద్‌లో సేవాలాల్ మహారాజ్ పేరిట బంజారా భవనాన్ని నిర్మించారని వెల్లడించారు. సేవాలాల్ జయంతికి ప్రత్యేక నిధులు కేటాయించి.. వారి జయంతి వేడుకలను అధికారికంగా జరుపుకుని వారిని గౌరవించుకున్నామని ఎక్స్ వేదికగా తెలిపారు.'బంజారాల్లో సామాజిక, సాంస్కృతిక, ఆధ్యాత్మిక చైతన్యాన్ని, దేశభక్తిని నింపిన మహనీయుడు సంత్ సేవాలాల్ మహారాజ్. తండాలను గ్రామ పంచాయితీలుగా చేసి సంత్ సేవాలాల్ మహారాజ్ కలలుగన్న తండా రాజ్యాన్ని కేసీఆర్ గారు నిజం చేశారు. భారతదేశ ప్రజల కోసం తన జీవితాన్ని ధారబోసిన సేవాలాల్ మహారాజ్ సేవలను గుర్తిస్తూ.. హైదరాబాద్ నగరంలో సేవాలాల్ మహారాజ్ పేరిట బంజారా భవనాన్ని కేసీఆర్ గారు నిర్మించారు. సేవాలాల్ జయంతికి ప్రత్యేక నిధులు కేటాయించి.. వారి జయంతి వేడుకలను అధికారికంగా జరుపుకుని వారిని గౌరవించుకున్నాం. వీరుడిగా, సంఘసంస్కర్తగా, దార్శనికుడిగా, వైతాళికుడిగా ప్రజల హృదయాల్లో సజీవంగా నిలిచిపోయిన సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా వారికి మా ఘన నివాళులు' అని కేటీఆర్ ట్వీట్ చేశారు.

# పోలీసుల దన్నుతో 'టీడీపీ' అరాచకాలు



ఈనెల 17న జరగబోయే ఉప ఎన్నికను అపహాస్యం చేసేలా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. చట్టాలను కాపాడాల్సిన పోలీసులే ఈ దౌర్జన్యకాండకు అండగా నిలుస్తున్నారని అన్నారు. ఆయన ఇంకా ఏమన్నారంటే...పిడుగురాళ్ళ మున్సిపాలిటీకి నాలుగేళ్ళ కిందట జరిగిన ఎన్నికల్లో ఉన్న మొత్తం 33 వార్డులను వైఎస్సార్‌సీపీ ఏకగ్రీవంగా గెలుచుకుంది. వైఎస్ జగన్ చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి ప్రజలు ఏకగ్రీవంగా గెలుపును అందించారు. మున్సిపల్ చైర్మన్ గా వైశ్య సామాజికవర్గానికి చెందిన సుబ్బారావు, వైస్ చైర్మన్‌గా దళిత సామాజిక వర్గానికి చెందిన ముక్కంటి, మైనార్టీల నుంచి జిలానీకి వైస్ చైర్మన్ పదవులను ఇచ్చాం.గత ఏడాది జనరల్ ఎలక్షన్స్ తరువాత వైస్ చైర్మన్ ముక్కంటి చనిపోవడంతో దానికి గానూ ఇప్పుడు ఉప ఎన్నిక జరగబోతోంది. మొత్తం 33 మున్సిపల్ కౌన్సిలర్ స్థానాలకు గానూ అన్నింటినీ వైఎస్సార్‌సీపీ గెలుచుకోగా, తాజాగా ఒకరు మాత్రం పార్టీని వీడి తెలుగుదేశంలో చేరారు. ప్రస్తుతం 32 మంది కౌన్సిలర్లు వైఎస్సార్‌సీపీకి ఉన్నారు. సంఖ్యాబలం చాలా స్పష్టంగా ఉండటంతో ఏకపక్షంగా ఉప ఎన్నికను తెలుగుదేశం కుట్రపూరితంగా అడ్డుకుంటోంది.గతంలో వైస్ చైర్మన్ ఎన్నికను అధికారులను బెదిరించి వాయిదా వేయించారు. బీఫారం సకాలంలో ఇవ్వకపోవడం వల్ల వాయిదా వేస్తున్నామంటూ అధికారులు కుంటిసాకులు చెప్పారు. మరుసటి రోజు వాయిదా వేయడంతో వైస్ చైర్మన్ ఎన్నిక కోసం వెడుతున్న వైఎస్సార్‌సీపీ కౌన్సిలర్లను పోలీసుల సహకారంతోనే కిడ్నాప్ చేసేందుకు తెగబడ్డారు. అన్యాయాలను అడ్డుకోవాల్సిన పోలీసులే అన్యాయంగా వ్యవహరించే పరిస్థితి కనిపించింది. ఆరోజు జరిగిన దారుణాన్ని అన్ని ఆధారాలతో బయటపెట్టడంతో మళ్లీ వాయిదా వేశారు.ఉప ఎన్నిక కోసం తెలుగుదేశం పార్టీ పోలీస్ యంత్రాంగాను ఉపయోగించుకుని చేస్తున్న దౌర్జన్యాలతో వైఎస్సార్‌సీపీ కౌన్సిలర్లు భయాందోళనకు గురవుతున్నారు. సాక్షాత్తు పోలీసులే మమ్మల్ని బెదిరిస్తున్నారు, కిడ్నాప్ చేసేందుకు ప్రయత్నించారు, ఇక మాకు రక్షణ ఎక్కడ ఉందని ఆందోళన చెందుతున్నారు. దీనిని భరించలేక కొందరు ఊరు వదిలి వెళ్లిపోయారు. ఈలోగానే మళ్లీ తెలుగుదేశం నేతలు, పోలీసులు కలిసి వైఎస్సార్‌సీపీ కౌన్సిలర్లపై దాడులకు, కిడ్నాప్‌లకు తెగబడ్డారు.తాజాగా తెలుగుదేశం నేతల బెదిరింపులకు భయపడి పక్కనే ఉన్న మాచవరం గ్రామంలో తన తల్లి ఇంట్లో తలదాచుకున్న కౌన్సిలర్ ను టీడీపీ నాయకులు, పోలీసులు కిడ్నాప్ చేశారని ఒక కౌన్సిలర్ భార్య సోషల్ మీడియాలో వీడియో ద్వారా బయటపెట్టారు.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
తెలుగు దినపత్రిక

సోమవారం 17 - 02 - 2025

# ఉదండాపూర్ నిర్వాసితులకు అండగా నిలబడతా

## గత ప్రభుత్వం చేసిన తప్పుకు నేను శిక్ష అనుభవిస్తున్నా
## నిర్వాసితులకు ముందునవన్నీ మంచి రోజులే
## ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి



**జడ్చర్ల,తెలంగాణ సేన న్యూస్ ఫిబ్రవరి 16 :** తాను ఎప్పుడూ ఉదండాపూర్ నిర్వాసితులకు అండగా నిలబడతానని, అధికార పక్షానికి చెందిన శాసనసభ్యుడినైనా అవసరమైతే వారి కోసం ఎవరితోనైనా పోరాడుతానని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి పునరుద్ఘాటించారు. మీ సమస్య నా సమస్య అనుకొని పోరాడుతున్నా, గత ప్రభుత్వం చేసిన తప్పుకు నేను శిక్ష అనభవిస్తున్నా అని చెప్పారు. ఉదండాపూర్ నిర్వాసితులకు ముందున్నవన్నీ మంచి రోజులేనని భరోసా ఇచ్చారు.ఉదండాపూర్ ప్రాజెక్టు నిర్వాసితుల సమస్యలపై ఆదివారం హైదరాబాద్ లోని జలమండలి కార్యాలయంలో రాష్ట్ర సాగునీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నిర్వహించిన ఉన్నతస్థాయి అధికారుల సమీక్షా సమావేశంలో అనిరుధ్ రెడ్డి పాల్గొని, ఉదండాపూర్ నిర్వాసితుల సమస్యలను మంత్రికి, ఇతర అధికారులకు వివరించారు. ఈ సందర్భంగానే అనిరుధ్ రెడ్డి మాట్లాడుతూ, ఉదండాపూర్ నిర్వాసితుల సమస్యలు, వారికి పునరావాస సహాయం పెంచాలనే విషయంగా తాను ఎమ్మెల్యే కాకముందు నుంచీ పోరాడుతున్నానని, ఎమ్మెల్యే అయ్యాక మొదటి అసెంబ్లీ సమావేశంలో కూడా ఈ సమస్య గురించే మాట్లాడానని గుర్తు చేసారు.ఉదండాపూర్ ప్రాజెక్టు పాలమూరు ప్రాజెక్టుకు గుండె వంటిదని ఇది పూర్తయితే దీని ద్వారా కుడి, ఎడమ కాల్వలకు నీళ్లు అందిస్తేనే 8 లక్షల ఎకరాలకు నీళ్లు అందుతాయని గుర్తు చేసామన్నారు. పాలమూరు ప్రాజెక్టులో అందరికంటే ఎక్కువగా నష్టపోయింది ఉదండాపూర్, వల్లూరు గ్రామస్తులేనన్న విషయాన్ని మంత్రి ఉత్తమ్ కు వివరించానని తెలిపారు. నిర్వాసితులకు ఇచ్చే పరిహారాన్ని పెంచే విషయం ప్రస్తుతం ప్రభుత్వ పరిశీలనలో ఉందని గుర్తు చేసారు. గతంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం మేడిగడ్డ ప్రాజెక్టు సామర్థ్యాన్ని ఒక టీఎంసీ పెంచి, ప్రాజెక్టు అంచనా వ్యయాన్ని రూ.30 వేల కోట్లు పెంచుకుందని, ఆ సమయంలోనే ఉదండాపూర్ నిర్వాసితుల సమస్యను పట్టించుకొని ఉంటే ఈ సమస్య ఎప్పుడో పరిష్కారమైయ్యేదని అనిరుధ్ రెడ్డి విమర్శించారు. అప్పుడు ఉదండాపూర్ నిర్వాసితుల సమస్యను పరిష్కరించకుండా బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన తప్పుకు ఇప్పుడు తాను శిక్ష అనుభవించాల్సి వస్తోందని అనిరుధ్ రెడ్డి వాపోయారు. పరిహారం మొత్తాన్ని పెంచడానికి ప్రభుత్వం వద్ద నిధులు లేవని అంటే తాను అంగీకరించనని మరోసారి స్పష్టం చేసారు. ఉదండాపూర్ నిర్వాసితులకు ఇచ్చే పరిహారం పెంచాల్సిందేనని సమావేశంలో తాను తేల్చి చెప్పానని అనిరుధ్ రెడ్డి వెల్లడించారు. తాను ఉదండాపూర్, వల్లూరుతో పాటు మిగిలిన 7 తాండాలకు చెందిన గ్రామస్తుల పక్షాన నిలబడిపోరాడుతానని, ఈ విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని చెప్పారు. దీని కోసం ఎవరితోనైనా పోరాడటానికి తాను సిద్ధమేనని ప్రకటించారు. డీజిల్ ధరలు పెరిగాయని కాంట్రాక్టర్లు చెప్తే వారికి వందల కోట్ల రుపాయల అంచనాలను పెంచి ఇచ్చిన సంఘటనలు అనేకం ఉన్నాయని, అలాగే రైతులకు నష్టం కలుగుతోందంటే వారికి ఇచ్చే పరిహారాన్ని పెంచడానికి కూడా ప్రభుత్వం ముందుకు రావాలని అనిరుధ్ రెడ్డి కోరారు. గతంలో పరిహారం పంపిణీ విషయంలో జరిగిన తప్పులను సరిదిద్దడానికి రీ సర్వే చేస్తున్నారని అన్నారు. సర్వే పూర్తయి అవార్డు పాసైతేనే పరిహారం విషయంలో ముందుకు వెళ్లే అవకాశం ఉంటుందని అభిప్రాయపడ్డారు. ఈ విషయాన్ని నిర్వాసితులు గుర్తించాలని కోరారు. ఉదండాపూర్ నిర్వాసితుల పక్షాన నిలబడి తాను చేస్తున్న పోరాటం కారణంగా తనకు మంచి పేరు వస్తుందనే ఈర్ష్యతో రాజకీయ లబ్ది కోసం కొంత మంది వారిని రెచ్చగొడుతున్నారని ఆరోపించారు. అలాంటి వారి మాటలను నమ్మకూడదని హితవు చెప్పారు. తాను ఎమ్మెల్యే అయిన తర్వాతనే ఆర్ అండ్ ఆర్ ప్యాకేజ్ కింద నిర్వాసితులకు రూ. 42 కోట్ల రూపాయలు విడుదల అయ్యాయని గుర్తు చేశారు.ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సమీక్షా సమావేశం పూర్తిగా సానుకూల వాతావరణంలో జరిగిందని, ఉదండాపూర్ నిర్వాసితులకు ముందు వచ్చేవన్నీ మంచి రోజులేనని పేర్కొన్నారు. పునరావాసం పెంపునకు సంబంధించిన ఫైలు పరిశీలనలో ఉందని, దానిపై త్వరలోనే నిర్ణయం తీసుకొనే అవకాశం ఉందని ఉత్తమ్ కుమార్ రెడ్డి ఈ సందర్భంగా హామీ ఇవ్వడంతో పాటుగా అధికారులకు పలు సూచనలు ఇచ్చారని, అధికారులు ఆప్రకారంగానే చర్యలు తీసుకుంటారని తెలిపారు. ఈ విషయంలో నిర్వాసితులకు ఎలాంటి అనుమానాలు అవసరం లేదని పేర్కొన్నారు.

# ఘనంగా మైనంపల్లి హన్మంతరావు వివాహ వార్షికోత్సవ వేడుకలు




**తెలంగాణ సేన న్యూస్ :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణ కేంద్రంలో ఆదివారం మల్కాజ్ గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు వాణి దంపతుల వివాహ వార్షికోత్సవం పురస్కరించుకొని కాంగ్రెస్ నాయకులు చిట్కుల మహిపాల్ రెడ్డి, నాయిని యాదగిరి, గోపాల రావు ఉప్పల ప్రవీణ్, కాంగ్రెస్ శ్రేణులు ఆధ్వర్యంలో మహంకాళి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రభుత్వ దావఖానలో రోగులకు పండ్లు పంపిణీ చేసి అనంతరం దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు అనంతరం కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ మా అభిమాన నాయకుడు, నిరంతరం ప్రజా సంక్షేమం కోసం పాటుపడే కాంగ్రెస్ సీనియర్ నాయకులు మైనంపల్లి హన్మంతరావు వాణి దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, అన్న అంటే నేను ఉన్న అంటూ ప్రతి ఒక్కరికి అండగా నిలుస్తూ ప్రజల ప్రేమ అభిమానాలు పొందిన మైనంపల్లి హన్మంతరావు ఇలాంటి పెళ్లి రోజులు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కోరుకోవడం జరిగిందని అన్నారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మోహన్నగారి రాజు, గోపాల్ రావు పంతులు, యెర్ల రాజశేఖర్ రెడ్డి, అనిల్ రెడ్డి, ఫారుక్ జానీ, బంగారు రెడ్డి, మల్లారెడ్డి, సంతోష్ పంతులు, సయ్యద్ బాబా,సమీర్ ఇర్షాద్,నాయిని తిరుపతి, రాజు,మామిడి కృష్ణ, శశిభూషన్ , కరుణాకర్, మహేశ్వర్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ ఈటెల రాజేందర్ కు టీజేయు డైరీ అందజేత



**తెలంగాణ సేన న్యూస్ :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలో ఆదివారం మల్కాజ్ గిరి ఎంపీ ఈటెల రాజేందర్ కు తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ 2025 డైరీ, క్యాలెండర్ అందజేసిన టీజేయు రాష్ట్ర అధ్యక్షులు కప్పర ప్రసాద్ రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బింగి స్వామి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టులు ప్రజలకు అధికారులకు వారధిగా పనిచేయాలని, ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరించే విధంగా పనిచేయాలని, జర్నలిస్టులకు సమాజంలో మంచి గుర్తింపు ఉందని, జర్నలిస్టులకు ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ శ్రీకాంత్ చారి, జిల్లా వర్కింగ్ కమిటీ సభ్యులు చంద్ర శేఖర్, రాజు, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్లకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను పూర్తి చేయాలి

## ఆటో యూనియన్ గౌరవాధ్యక్షులు ఉమా మహేష్



**హైదరాబాద్, తెలంగాణ సేన న్యూస్ :** క్రాంతి ఆటో యూనియన్ ఐడిపిఎల్ అడ్డ ఆటో డ్రైవర్ల సమావేశం నేడు గాంధీనగర్ ఏఐటీయూసీ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆటో యూనియన్ గౌరవాధ్యక్షులు సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్ విచ్చేసి కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు 12000 ఇస్తామని అదేవిధంగా మీటర్ చార్జీలు పెంచుతామని అనేక వాగ్దానాలు చేసి నేడు వాటిని అమలు చేయడంలో విఫలమైందని వెంటనే ఆటో డ్రైవర్లకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చినటువంటి హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి అన్ని కార్మిక సంఘాల్లో ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లు గతంలో సమ్మె నోటీసులు ఇస్తే రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గారు ఆటో డ్రైవర్ల సమస్యలను నెరవేరుస్తామని చెప్పి నేటికీ రెండు నెలలు గడిచినప్పటికీ ఎటువంటి స్పందన లేకపోవడం సిగ్గుచేటు కరమని, రాష్ట్ర ఏఐటీయూసీ ఆటో డ్రైవర్ యూనియన్ ఇచ్చిన పిలుపుమేరకు రానున్న రోజుల్లో కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలో కూడా అన్ని ఆటో కార్మిక సంఘాలను కూడగట్టుకుని పెద్ద ఎత్తున ఆందోళనను నిర్వహిస్తామని, కేంద్రంలో ఉన్నటువంటి బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం రెండు బూర్జువా పార్టీలే కాబట్టి అవి రెండు కూడా వ్యాపారవర్గ దృష్టితోటే పరిపాలన సాగిస్తాయని కార్మిక వర్గ దృక్పథంతో పనిచేయవని కార్మిక వర్గ దృష్టితోటి పనిచేసే ఏకైక పార్టీలు కమ్యూనిస్టు పార్టీలేనని కాబట్టి కార్మిక వర్గ లోకమంతా కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో ఉంటే కార్మికులే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి కార్మికుల సమస్యలను పరిష్కరించుకోవచ్చని ఈ విషయాన్ని కార్మిక నాయకులందరూ ప్రజలకు తెలియజేసేలా పనిచేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయుసీ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, ఏఐటియుసి నియోజకవర్గ అధ్యక్షుడు హరినాథ్, ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షుడు కుమార్, ఆటో యూనియన్ నాయకులు విజయ్,చందు, పూర్ణ, యాదన్న, నగేష్, తోపాటు సుమారు 40 మంది ఆటో యూనియన్ కార్మికులు పాల్గొన్నారు.

# హనుమాన్ నగర్‌లో ఉచిత వైద్య శిబిరం



**బండ్ల గూడ, తెలంగాణ సేన న్యూస్ :** బండ్లగూడలోని హనుమాన్ నగర్ వినాయక మండపంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. శ్రీ భాస్కర ఐ అండ్ డెంటల్ క్లినిక్, అపోలో షుగర్ క్లినిక్స్, జనహిత సేవా ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ఈ శిబిరంలో 100 మందికి ఉచితంగా బిపి, షుగర్ రక్తంలో హిమోగ్రోబిన్ శాతం పరీక్షించారు. ప్రముఖ దంత వైద్యులు డాక్టర్ ఎం వివేక్ భార్గవ శిబిరానికి హాజరైన వారికి దంత సమస్యలపై అవగాహన కల్పించి, మందులను సూచించారు.నేత్ర వైద్యురాలు డాక్టర్ ఐ. వి. రమ్య, ప్రతి ఒక్కరికి కంటి చూపును పరీక్షించారు. నేత్రాల సంరక్షణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.భారత్ వికాస్ పరిషత్ సంస్థ ఆధ్వర్యంలో ప్రతి ఒక్కరికి రక్తంలో హిమోగ్లోబిన్ శాతం పరీక్షించారు. రక్తహీనత ఉన్నవారికి ఉచితంగా ఐరన్ ఫోలిక్ ఆసిడ్ టాబ్లెట్లను అందజేశారు. రక్తహీనత అధిగమించడానికి తీసుకోవాల్సిన ఆహారం నియమాల గురించి ప్రజలకు వివరించారు. ఈ శిబిరంలో జనరల్ ఫిజీషియన్ డాక్టర్ వి. అఖిల్, లిహనుమాన్ నగర్ కాలనీ అధ్యక్షుడు నరేందర్, జనహిత సేవ ట్రస్ట్ ప్రతినిధులు డాక్టర్ ప్రసాద్, వెంకట నారాయణ, గణేష్, నర్సింగ్ రావు పాల్గొన్నారు.

# బహుళ జాతి కంపెనీల ప్రయోజనం కోసం పాకులాడుతున్న పాలకులు

## విధ్వంసకర అభివృద్ధిని కొనసాగిస్తున్న పాలకులు
## టి పి ఎఫ్ సభలో వక్తలు




**జనగామ, తెలంగాణ సేన న్యూస్ :** తెలంగాణ ప్రజా ఫ్రంట్ జనగామ జిల్లా మహాసభలు జనగామ పట్టణం లో ఘనంగా నిర్వహించారు. పాకాల వెంకన్న సభఅధ్యక్షత వహించగా పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్, భారత్ బచావో నాయకులు గాదె ఇన్నయ్య, టీపీఎఫ్ రాష్ట్ర కన్వీనర్ రాచమోని నాగభూషణం, ఏ నర్సింహా రెడ్డి, బి రమాదేవి లు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. దేశవ్యాప్తంగా పాలకవర్గాలు తీసుకుంటున్న ప్రజావ్యతిరేక నిర్ణయాలను ప్రజలపై చేస్తున్న యుద్ధంగా అర్థం చేసుకోవాలన్నారు. అంతర్జాతీయంగా సామ్రాజ్యవాద దేశాల మెప్పుకోసం , బహుళజాతి కంపెనీల ప్రయోజనం కోసం మన పాలకవర్గాలు పాకులాడుతున్నారు అని మండి పడ్డారు. దేశంలోని ఆదివాసీలు , దళితులు , బలహీన వర్గాల వారు , ముస్లిం మైనారిటీలు పాలకుల అభివృద్ధి నమూనాలో సమిధలవుతున్నారు . ప్రజల అభివృద్ధి నమూనాను పక్కన పెట్టి విధ్వంసకర్త అభివృద్ధిని పాలకులు కొనసాగిస్తున్నారని చెప్పారు. ఎన్నికల సమయంలో వారు ఇచ్చిన హామీలను వారే కాలరాస్తున్నారు . దేశ సౌభాగ్యం కోసం , రైతులు , రైతుకూలీలు , శ్రామికులు తమ రక్తాన్ని ధారపోస్తుంటే రాజకీయ నాయకులు , పెట్టుబడిదారులు ఈ దేశాన్ని దోచుకుంటున్నారని, ఈ దోపిడి విధ్వంసకర అభివృద్ధి నమూనాలో భాగమే హైద్రాబాద్లో 30 వేల ఎకరాలలో ఫోర్త్ సిటీ , రేస్ కోర్టులు , గోల్ఫ్ కోర్టులు , క్రికెట్ కోర్టులు , రాష్ట్రం చుట్టూ నేషనల్ హైవేలు , ఇండస్ట్రియల్ పార్కులు , ఫార్మా విలేజ్ లు , ఇథనాల్ ఫ్యాక్టరీలు , కొత్తగూడెం , వరంగల్ , దామగుండం తదితర చోట్ల విమానాశ్రయాలు ప్రజా అభిప్రాయానికి భిన్నంగా ప్రస్తుత ప్రభుత్వం కూడా ఏర్పాటు చేయచూస్తున్నది.ప్రజలు ఉద్యమించాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని అన్నారు . ఈ కార్యక్రమంలో టి పి ఎఫ్ రాష్ట్ర కో కన్వీనర్ సంజీవ రావ్, కడమంచి రాంబాబు, కాసేపాక మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# సంజీవ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నడికుడ శివ



**మహేశ్వరం, తెలంగాణ సేన న్యూస్ :** ఐఎన్‌టియుసి జాతీయ అధ్యక్షులు కార్మిక పితామహుడు డాక్టర్ జి సంజీవ రెడ్డి జన్మదినం సందర్భంగా మహేశ్వరం మండలం ఐ ఎన్ టి యు సి కార్మిక శాఖ అధ్యక్షులు నడికుడ శివ హృదయపూర్వకంగా శుభకంక్షలు తెలిపారు.ఈ యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రోహిత్,కార్తీక్, శ్రీధర్ ,గణేష్, యాదయ్య, తదితరులు..పాల్గొన్నారు.

# జన్నారంలో 40 పడకల కమ్యూనిటీ ఆసుపత్రి ఏర్పాటు చేయాలి

**మంచిర్యాల, తెలంగాణ సేన న్యూస్ :** జన్నారం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన వివిధ కుల సంఘాల వారు మరియు విశ్రాంత ఉద్యోగులు సమావేశమై జన్నారం మండలానికి సంబంధించిన పలు సమస్యలపై చర్చించి ప్రజలకు అత్యవసరంగా పరిష్కరించాల్సిన సమస్యలలో ప్రధానమైనదిగా ఈ ప్రాంత ప్రజలకు వైద్య సదుపాయం ఏర్పాటు చేయుటకు 40 పడకల కమ్యూనిటీ ఆసుపత్రిని ఏర్పాటు చేయాలని నూతనంగా ఎన్నికైన కమిటీ తీర్మానించింది జన్నారం పట్టణం సమీపంలోని కడెం దస్తురాబాద్ మరియు దండేపల్లి లోని అనేక గ్రామాలకు కేంద్రముగా ఉన్నందున మరియు ఈ మండలాలలో ఎక్కువ మంది గిరిజన దళిత వెనుకబడిన కులాల పేద ప్రజలు ఎక్కువగా ఉంటూ తమ వైద్యం కొరకు 60 కిలోమీటర్ల పైబడి దూరాన గల మంచిర్యాల్ జగిత్యాల్ నిర్మల్ మరియు ఆదిలాబాద్ కు వ్యయ ప్రయాసలకు ఓర్చి వెళుతున్నారు కాబట్టి ఇక్కడ కమ్యూనిటీ ఆసుపత్రి ఏర్పాటు చేయడం వలన సుమారు లక్షమంది ప్రజలు వైద్య సదుపాయం పొందే వీలుంది కాబట్టి ఈ సమస్యను న్యాయమైనదిగా భావించి స్థానిక ఎమ్మెల్యే , పార్లమెంటు సభ్యుడు మరియు జిల్లా ఇన్చార్జి మంత్రి గారు వెంటనే స్పందించి ప్రజల ఆకాంక్షల కణుగునంగా 40 పడకల కమ్యూనిటీ ఆసుపత్రి ఏర్పాటు చేయించుటకై తగు చర్య తీసుకోగలరని కోరుతున్నాము.ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన కన్వీనర్ శ్రీ రామోజు కొండయ్య గారు కో కన్వీనర్ లుగా కోడూరి చంద్రయ్య గారు ఆదేపు లక్ష్మీనారాయణ గారు కదార్ల నరసయ్య గారు మూల భాస్కర్ గౌడ్ గారు కుంట మహేష్ గారు అడ్డగూరి భూమన్న గారు కోడి జుట్టు రాజయ్య గారు కస్తూరి నాగేశ్వర్ గారు గుర్రాల మురళీ గారు శ్రీరామల భూమా చారి గారు ఒల్లాల నర్సా గౌడ్ గారు కస్తులాపురి నాగేందర్ గారు ఐలవేణి రవి గారు నాయిని లచ్చన్న గారు మద్రిపల్లి శేఖర్ గారు రాచకొండ రాజేష్ గొల్లపల్లి వెంకటరమణ శ్రీరాముల భూమా చారి గారు ప్రెస్ పురుషోత్తం గారు తదితరులు పాల్గొన్నారు.

# పట్టుదలతో చదివి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలి

## జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి నరసింహస్వామి



**మహబూబాబాద్ తెలంగాణ సేన ఫిబ్రవరి :** బీసీ సంక్షేమ శాఖ, ఎస్సీ సంక్షేమ శాఖ పదవ తరగతి విద్యార్థులకు ప్రేరణ మరి యు శిక్షణ తరగతులను మహబూబాబాద్ సోషల్ వెల్ఫేర్ గర్ల్స్ ఆడిటోరియంలో ఆదివారం ప్రారంభం అయింది.ఈ సందర్భంగా నరసింహస్వామి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ అన్ని వసతి గృహాలలో అత్యాధునిక వసతులు , సౌకర్యాలతో కూడిన విద్యను అందించడం జరుగుతుందని ప్రతి ఒక్క విద్యార్థిని విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు, చదువుకున్న విద్యాసంస్థకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచిచారు.జిల్లా విద్యాశాఖ అధికారి సబ్జెక్టు ఎక్సుర్ట్స్ లో సబ్జెక్టు వారీగా అరేంజ్ చేయడం జరిగినది, ఇందులో భాగంగా సోషల్ సన్స్ కు ఓం ప్రకాష్ టిచర్ , మ్యాస్ కొరకు సదయ్య టిచర్ ,సోషల్ కొరకు వార్త అశోక్ టిచర్ ,అలాగే హిందీ కొరకు శ్రీధర్ టిచర్ ,ఇంగ్లీష్ కొరకు సత్యనారాయణ టీచర్, బయోసైన్స్ కొరకు రామ్మోహన్ గారిని తెలుగు కొరకు సురేష్, టిచర్ ను అరేంజ్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమము పై పైన తెలిపిన సబ్జెక్ట్ ఎక్సుర్ట్స్ తో విజయవంతముగా పూర్తి చేయడమైనది.ఈ కార్యక్రమంలో ఎస్సీ సంక్షేమ అధికారులు యాలాద్రి, వీరన్న, ఎల్ల స్వామి, శ్రీలత, రజిని, ధనలక్ష్మి, వెంకన్న, హిమబిందు, పూర్ణచందర్, 10వ తరగతి బాల బాలికలు అటెండ్ కావడం జరిగినది.

# తల సేమియా బాధితుల పిల్లల కోసం రక్తదాన శిబిరం ఏర్పాటు

## ప్రావీణ్యం లీడ్ లైఫ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు
## రక్తదాన శిబిరం కోసం సెంట్రల్ పేస్ కమిటీ, యూత్ క్లబ్ కమిటీ సహకారం





**సికింద్రాబాద్, తెలంగాణ సేన న్యూస్ :** సికింద్రాబాద్ మెట్టుగూడ లో ఆదివారం రోజు ప్రావీణ్యం లీడ్ లైఫ్ ఫౌండేషన్ తల సేమియా బాధ్యత పిల్ల ల కోసం రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ప్రావీణ్యం లైఫ్ ఫౌండేషన్ 2018 సంవత్సరంలో స్థాపించారు. ఈ ఫౌండేషన్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలను చేపట్టిన కమిటీ సభ్యులు . అందులో భాగంగా సెంట్రల్ పేస్ కమిటీ సహకారంతో తల సేమియా పిల్లల బాధ్యతలు కోసం మెట్టుగూడ చౌరస్తా లో రక్తదాన శిబిరాన్ని కమిటీ సభ్యులు ఏర్పాటు చేశారు. ఈ రక్తదాన శిబిరానికి 53 మంది యువత ముందుకొచ్చి రక్తదానం చేశారు. ఈ రక్తదాన శిబిరంలో ఈస్ట్ జోన్ ఏసిపి జైపాల్ రెడ్డి , సీఐ అనుదీపు పాల్గొన్నారు. ఏసీపీ జైపాల్ రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి సేవ కార్యక్రమాన్ని చేపట్టిన ప్రావీణ్యం లీడ్ లైఫ్ ఫౌండేషన్ కమిటీ సభ్యులను అభినందించారు. ఇలాంటి కార్యక్రమాల వల్ల ఎంతోమంది పేద తల సేమియా బాధ్యత పిల్లలకు ఊపిరి పోసిన ప్రాణదాతగా ఈ కమిటీ సభ్యులు నిలిచిపోతారని సందర్భంగా కొనియాడిన ఏసిపి జైపాల్ రెడ్డి. ప్రావీణ్యం లీడ్ లైఫ్ ఫౌండేషన్ వారు చేపట్టిన రక్తదాన శిబిరానికి సెంట్రల్ పేస్ కమిటీ, యూత్ లీగ్ క్లబ్ కమిటీ సభ్యులు ఎంతో సహాయ సహకారాలు అందించారు. సెంట్రల్ ప్లేస్ కమిటీ సభ్యులు నారాయణరెడ్డి , శరత్ శ్యామ్, శ్రీలత, సయ్యద్ ఖలీద్, సోమయ్య, మధుసూదన్ , లక్ష్మణ్ , యూత్ లీగ్ క్లబ్ సభ్యులు సిద్ధార్థ పొంగుల ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# క్రైస్తవులు యేసు క్రీస్తు లాగా నిస్వార్థంతో పరిశుద్ధంగా జీవించాలి : పెంతెకోస్టల్ బ్రదర్ శరవణన్ కుమార్



**కంటోన్మెంట్ ,తెలంగాణ సేన న్యూస్ 16 :** సికింద్రాబాద్ మారేడుపల్లి "ది పెంతుకోస్తు మిషన్" చర్చిలో బ్రదర్ గా సేవలు అందిస్తున్న శరవణన్ దేశ రాజధాని ఢిల్లీలో సేవలు చేసేందుకు టిపియం చర్చి తరపున బదిలీపై వేళ్లనున్నారు.తమిళనాడు నుండి సికింద్రాబాద్ వచ్చి, గత 18 సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్రంలో మిర్యాల గూడ ,నల్లగొండ ,మలక్ పేట, ఉప్పల్ కరీంనగర్ మొదలగు ప్రాంతాల్లో చర్చి పాస్టర్ గా సేవలు అందించి కుల మతాలకు అతీతంగా ప్రజలకు రక్షణ సువార్త, విశ్వాసాలను ఆత్మీయంగా బైబిల్ వాక్య బోధనలతో బలపరిచారు. ఈ సందర్భంగా పలు ప్రాంతాల నుండి వచ్చిన క్రైస్తవ విశ్వాసులు నాయకులు ఆదివారం ప్రార్థనల అనంతరం వారిని అభినందించి వారికి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా బ్రదర్ శరవణన్ మాట్లాడుతూ....ప్రతి క్రైస్తవ విశ్వాసి యేసు క్రీస్తు లాగా నిస్వార్థంతో పరిశుద్ధంగా జీవించాలని అందుకు తన జీవితం ఆదర్శమని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వాస సహోదరులు పి. జాన్, ప్రభుదాస్ ఆనంద్, జెరుషలేం మత్తయ్య, జోస్పిన్ , ఏనోషు హెప్సిభ, ఎబ్బేజ్ , అరుణ్ నిరీక్షణ్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను మరియు చిన్నారులను ఆశీర్వదించిన కుంజ కుసుమాంజలి సూర్య



**కొత్తగూడ తెలంగాణ సేన :** మండలంలోని సాదిరెడ్డిపల్లికి చెందిన జిట్టబోయిన పిచ్చమ్మ- సారయ్య వారి ఏకైక పుత్రుడు బాలకృష్ణ యాదవ్ వివాహం శాలినితో జరిగిన వివాహ వేడుకల్లో మరియు వట్టం ఈశ్వరమ్మ అశోక్ దంపతులకు చెందిన సంజన వర్షన లకు ఓని అలంకరణ శుభ: కార్యక్రమంలో పాల్గొని చిన్నారులను... తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ అనసూయ సీతక్క వారి ఆదేశాల మేరకు ఆశీర్వదించిన కుంజ కుసుమాంజలి సూర్య నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు.ఈ కార్యక్రమంలో కొత్తగూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వజ్జ సారయ్య సుంకరబోయిన మొగిలి కొత్తగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బానోత్ రూప్ సింగ్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాంగ్రెస్ పార్టీ యూత్ మండల అధ్యక్షులు బోయినేని ప్రశాంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా ఓబీసీ జనరల్ సెక్రెటరీ వల్లపు రంజిత్ కాంగ్రెస్ పార్టీ జిల్లా యూత్ జనరల్ సెక్రెటరీ నోముల ప్రశాంత్ యాదవ్ పులుస ం సరోజన పాపయ్య మాజీ సర్పంచ్ కత్తుల వెంకన్న గ్రామ కమిటీ అధ్యక్షుడు కందుల సందీప్ పార్టీ ఎన్ రోలర్ సోషల్ మీడియా కోఆర్డినేటర్.

# ఈరోజు పెద్ద బోయిన శ్రీనివాస్‌ని పరామర్శించిన భూక్య జంపన్న



**ములుగు జిల్లా ప్రతినిధి : తెలంగాణ సేన న్యూస్ :** ములుగు జిల్లా దివ్యాంగుల సంఘం అధ్యక్షులు పెద్దబోయిన శ్రీనివాస్ గారు కిడ్నీ స్టోన్ సమస్యతో బాధపడుతూ హనుమకొండ లోని అజరా హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. అలాగే శ్రీనివాస్ గారికి ఈరోజు సర్జరీ జరిగిందని తెలుసుకున్న భూక్య జంపన్న గారు హనుమకొండ లోని అజర హాస్పిటల్ చేరుకొని ఆరోగ్య పరిస్థితులను తెలుసుకున్నారు.. శ్రీనివాస్ తో మాట్లాడి మీరు బాధపడవద్దని మీ వెంట నేను ఉన్నానని శ్రీనివాస్ గారికి ధైర్యన్ని ఇచ్చారు. అలాగే శ్రీనివాస్ గారి కుటుంబ సభ్యులతో మాట్లాడి మనో ధైర్యాన్ని ఇచ్చారు. అలాగే మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను కోరారు.

# జాతీయ స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపిక



**ములుగు జిల్లా ప్రతినిధి : తెలంగాణ సేన న్యూస్ :** ఫిబ్రవరి 16 : ఏటూర్ నాగారం క్రీడా ప్రాంగణం లో నిత్యం సాధన చేస్తున్న క్రీడాకారులు జి .సాయిరాం, నరేంద్ర చారి, వి సంజయ్, ఎం రామయ్య, వి ప్రేమ్ సాగర్, ఎం.అర్జున్ ఆల్ ఇండియా ఇంటర్ డిస్టిక్ జాతీయ హ్యాండ్ బాల్ సబ్ జూనియర్ బాలుర చాంపియన్షిప్ - 2025 ఈ క్రీడాకారులు ఈనెల17 నుండి 20 తేదీలో హైదరాబాదులో గచ్చిబౌలి స్టేడియంలో జాతీయ స్థాయి పోటీలలో పాల్గొంటారని కోచ్ పర్వతాల కుమారస్వామి తెలిపారు. వీరిని ఏటూర్ నాగారం గ్రామ పెద్దలు బండ్ల డాక్టర్ వరప్రసాద్ రావు, చిటమట రఘు, వావిలాల ఎల్లయ్య, మల్లయ్య, ప్రభాకర్, శ్రీనివాస్ క్రీడాకారులని అభినందించారు.

## గిగా వర్కర్లు, వ్యక్తిగత అవసరాల కోసం ఓలా ఎలక్ట్రిక్ నాలుగు స్కూటర్లు ఇవీ డిటెయిల్స్




ప్రముఖ ఎలక్ట్రిక్ టూవీలర్స్ తయారీ సంస్థ ఓల ఎలక్ట్రిక్ మార్కెట్లోకి గిగ్, ఎస్1 జడ్ శ్రేణిలో కొత్త స్కూటర్లను తీసుకొచ్చింది. గిగ్ శ్రేణిలో ఓలా గిగ్ , ఓలా గిగ్ం స్కూటర్లు ఉన్నాయి. ఓలా గిగ్ స్కూటర్ రూ.39,999 (ఎక్స్ షోరూమ్), ఓలా గిగ్ ం స్కూటర్ రూ.49,999 (ఎక్స్ షోరూమ్) గా నిర్ణయించింది. ఇక ఎస్1 జడ్ శ్రేణిలో ఎస్2 జడ్, ఎస్1 జడ్ం స్కూటర్లు ఉన్నాయి. ఎస్1 జడ్ స్కూటర్ ధర రూ.59,999 (ఎక్స్ షోరూమ్), ఎస్1 జడ్ం స్కూటర్ ధర రూ.64,999 (ఎక్స్ షోరూమ్)లకు లభిస్తాయి. ఆసక్తి గల వారు రూ.499 చెల్లించి బుక్ చేసుకోవచ్చునని ఓలా ఎలక్ట్రిక్ వెల్లడించింది. వచ్చే ఏడాది ఏప్రిల్ నుంచి గిగ్ శ్రేణి స్కూటర్లు, మే నెల నుంచి ఎస్1 జడ్ శ్రేణి స్కూటర్ల డెలివరీ ప్రారంభం కానున్నాయి. ఓలా గిగ్ స్కూటర్ ని గిగా వర్కర్ల కోసం ఓలా ఎలక్ట్రిక్ ఆవిష్కరించింది. తక్కువ దూరం ప్రయాణించడానికి వీలుగా ఈ స్కూటర్ డిజైన్ చేసింది. 1.5 కిలోవాట్ల రిమూవల్ బ్యాటరీతో వస్తున్న ఈ స్కూటర్.. సింగిల్ చార్జింగ్ తో 112 కి.మీ దూరం ప్రయాణిస్తుంది. గరిష్టంగా గంటకు 25 కి.మీ దూరం ప్రయాణిస్తుంది. బీ2బీ కొనుగోళ్లకు, రెంటల్ అవసరాలకు అందుబాటులో ఉంటుంది. దూర ప్రయాణాలు చేసే గిగ్ వర్కర్ల కోసం ఓలా గిగ్ం తీసుకొచ్చింది ఓలా ఎలక్ట్రిక్. 1.5 కిలోవాట్ల డ్యుయల్ బ్యాటరీ ప్యాక్‌తో వస్తున్న ఈ స్కూటర్ సింగిల్ చార్జింగ్ తో 81 కి.మీ దూరం, రెండు బ్యాటరీలతో 157 కి.మీ దూరం ప్రయాణించవచ్చు. ఈ స్కూటర్ కూడా బీ2బీ కొనుగోళ్ల కోసం, రెంటల్స్ కోసం అందుబాటులోకి తేనున్నది. తక్కువ ధరకే పర్సనల్ అవసరాల కోసం డిజైన్ చేసిన స్కూటర్ ఓలా ఎస్1 జడ్. 1.5 కిలోవాట్ల డ్యుయల్ బ్యాటరీలతో వస్తున్నది. సింగిల్ బ్యాటరీతో 75 కి.మీ, రెండు బ్యాటరీలతో 146 కి.మీ దూరం ప్రయాణిస్తుందీ స్కూటర్. గరిష్టంగా గంటలకు 70 కి.మీ దూరం ప్రయాణిస్తుంది. ఎల్సీడీ డిస్ ప్లే, ఫిజికల్ కీ కూడా ఉంటాయి. పర్సనల్, వాణిజ్య వినియోగానికి రూపొందించిన స్కూటర్ ఓలా ఎస్1 జడ్ం. 1.5 కిలోవాట్ల డ్యుయల్ బ్యాటరీతో వస్తున్నది. ఐడీసీ రేంజీ 75 కి.మీ దూరం, రెండు బ్యాటరీలతో 146 కి.మీ దూరం ప్రయాణిస్తుంది. గరిష్టంగా గంటకు 70 కి.మీ దూరం ప్రయాణిస్తుంది. ఫిజికల్ కీ, ఎల్సీడీ డిస్ ప్లే కూడా ఉంటాయి. ఇంటి అవసరాల కోసం ఓలా ఎలక్ట్రిక్ 'పవర్ పాడ్' తెచ్చింది. దీని సాయంతో ఓలా పోర్టబుల్ బ్యాటరీని ఇన్వర్టర్‌లా వినియోగించుకోవచ్చు. 1.5 కిలోవాట్ల బ్యాటరీ సాయంతో 5 ఎల్ఈడీ బల్బులు, మూడు సీలింగ్ ఫ్యాన్లు, ఒక టీవీ, ఒక మొబైల్ ఫోన్, ఒక వై-ఫై రూటర్ మూడు గంటలు వాడుకోవచ్చు.. విద్యుత్ సరఫరా కొరత ఉన్న వారికి ఉపయుక్తంగా ఉంటుందని ఓలా ఎలక్ట్రిక్ తెలిపింది. ఓలా ఎలక్ట్రిక్ పవర్ పాడ్ రూ.9,999లకు లభిస్తుంది.

## శాంసంగ్ బంపరాఫర్ రూ.33,999లకే గెలాక్సీ ఎస్23 ఎఫ్ఈ



దక్షిణ కొరియా ఎలక్ట్రానిక్స్ మేజర్ శాంసంగ్ తన శాంసంగ్ గెలాక్సీ ఎస్23 ఎఫ్ఈ ఫోన్‌పై భారీ డిస్కౌంట్ అందుబాటులోకి వచ్చింది. ఈ నెల 29తో ముగియనున్న ఫ్లిప్‌కార్ట్ బ్లాక్ ఫ్రైడే సేల్ లో 60 శాతం డిస్కౌంట్‌పై అసాధారణ ఫీచర్లు, పెర్ఫార్మెన్స్ గల శాంసంగ్ గెలాక్సీ ఎస్23 ఎఫ్ఈ ఫోన్ విక్రయిస్తోంది. ఈ ఫోన్ లాంచింగ్ ధర రూ.84,999. కాగా, ఫ్లిప్ కార్ట్ ద్వారా రూ.33,999లకే లభిస్తుంది. మీరు కొత్త స్మార్ట్ ఫోన్ కొనుగోలు చేయాలనుకుంటే.. టాప్ హై ఎండ్ ఫోన్- శాంసంగ్ గెలాక్సీ ఎస్23 ఎఫ్ఈ ఫోన్ తక్కువ ధరకే సొంతం చేసుకోవచ్చు. దీనికి అదనంగా ఫ్లిప్ కార్ట్ యాక్సిస్ బ్యాంకు క్రెడిట్ కార్డు ద్వారా శాంసంగ్ గెలాక్సీ ఎస్23 ఎఫ్ఈ ఫోన్ కొనుగోలు చేస్తే ఐదు శాతం అన్ లిమిటెడ్ క్యాష్ బ్యాక్ పొందొచ్చు. ఎక్స్చేంజ్ ఆఫర్ కింద రూ.26 వేల వరకూ ధర తగ్గింపు పొందొచ్చు. శాంసంగ్ గెలాక్సీ ఎస్23 ఎఫ్ఈ ఫోన్ 120 హెర్ట్జ్ రీఫ్రెష్ రేటుతోపాటు 6.4 అంగుళాల ఎఫ్‌హెచ్‌డీ ం డైనమిక్ అమోలెడ్ 2ఎక్స్ డిస్ ప్లే, ట్రిపుల్ రేర్ కెమెరా సెటప్ %-% 50 మెగా పిక్సెల్ వైడ్ కెమెరా, 12 మెగా పిక్సెల్ ఆల్ట్రావైడ్ కెమెరా, 8 మెగా పిక్సెల్ టెలిఫోటో కెమెరా, సెల్ఫీలూ వీడియో కాల్స్ కోసం 10 మెగా పిక్సెల్స్ కెమెరా ఉంటాయి. 50-మెగా పిక్సెల్ కెమెరా 3ఎక్స్ ఆప్టికల్ జూమ్ కలిగి ఉంటుంది. శాంసంగ్ నైటోగ్రఫీ మద్దతుతో అడ్వాన్స్డ్ డిజిటల్ ఇమేజ్ స్టెబిలైజేషన్ (వీడీఐఎస్), ఆప్టికల్ ఇమేజ్ స్టెబిలైజేషన్ (ఓఐఎస్) లతో కూడిన కెమెరా సిస్టమ్ ఉంటుంది. శాంసంగ్ గెలాక్సీ ఎస్23 ఎఫ్ఈ ఫోన్ ఎక్స్ నోస్ 2200 ఎస్వోసీ ప్రాసెసర్ కలిగి ఉంటుంది. 8 జీబీ ర్యామ్ విత్ 128 జీబీ స్టోరేజీ, 8 జీబీ ర్యామ్ విత్ 256 జీబీ స్టోరేజీ కలిగి ఉంటుంది. 25 వాట్ల ఫాస్ట్ చార్జింగ్ మద్దతుతో 4500 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీ ఉంటుంది. కేవలం 30 నిమిషాల్లో 50 శాతం చార్జింగ్ అవుతుంది. 5జీ, బ్లూటూత్ 5.3, ఎన్ఎఫ్సీ, జీపీఎస్, వైర్ లెస్ పవర్ షేర్ కనెక్టివిటీ కలిగి ఉంటుంది.

## రియల్‌మీ ప్రీమియం ఫోన్ రియల్‌మీ జీటీ7 ప్రో ఇవీ డిటెయిల్స్




ప్రముఖ చైనా స్మార్ట్ ఫోన్ల తయారీ సంస్థ రియల్‌మీ తన ప్రీమియం ఫోన్ రియల్‌మీ జీటీ7 ప్రో ను భారత్ మార్కెట్లో ఆవిష్కరించింది. రియల్‌మీ జీటీ7 ప్రో ఫోన్ 12 జీబీ ర్యామ్ విత్ 256 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.59,999, 16 జీబీ ర్యామ్ విత్ 512 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.65,999 పలుకుతుంది. ఈ నెల 29 మధ్యాహ్నం 12 గంటల నుంచి రియల్‌మీ జీటీ7 ప్రో ఫోన్ విక్రయాలు ప్రారంభం అవుతాయి. రియల్‌మీ వెబ్‌సైట్, ఈ-కామర్స్ ప్లాట్‌ఫామ్ అమెజాన్‌ల్లో ఫోన్లు లభిస్తాయి. మార్స్ ఆరెంజ్, గెలాక్సీ గ్రే రంగుల్లో లభిస్తుందీ ఫోన్. రియల్‌మీ జీటీ7 ప్రో ఫోన్ 120 హెర్ట్జ్ రీఫ్రెష్ రేటుతోపాటు 6.78 అంగుళాల ఎల్టీపీఓ అమోలెడ్ ఫుల్ హెచ్డీం రిజొల్యూషన్ డిస్ ప్లే కలిగి ఉంటుంది. క్వాడ్ కర్వ్ స్క్రీన్ విత్ సపోర్ట్స్ డోల్బీ విజన్ అండ్ హెచ్డీఆర్ 10ం కంటెంట్ తో వస్తుంది. ఏజీ గ్లాస్ రేర్ ప్యానెల్ విత్ అల్యూమినియం ఉంటుంది. క్వాల్ కామ్ 8 స్నాప్ డ్రాగన్ 8 ఎలైట్ ఎస్వోసీతో వస్తున్న తొలి స్మార్ట్ ఫోన్ ఇది. సోనీ ఐఎంఎక్స్906 50-మెగా పిక్సెల్ ప్రైమరీ కెమెరా, సోనీ ఐఎంఎక్స్ 882 50-మెగా పిక్సెల్ టెలిఫోటో కెమెరా, సోనీ ఐఎంఎక్స్ 355 8-మెగా పిక్సెల్ ఆల్ట్రావైడ్ కెమెరా, సెల్ఫీలూ వీడియో కాల్స్ కోసం 16-మెగా పిక్సెల్ కెమెరా ఉంటుంది. ఆండ్రాయిడ్ 15 బేస్డ్ రియల్‌మీ యూఐ 6.0 వర్షన్ పై పని చేస్తుంది. మూడేండ్ల పాటు సాఫ్ట్ వేర్ అప్ డేట్స్, నాలుగేండ్ల పాటు సెక్యూరిటీ అప్ డేట్స్ అందిస్తుంది. రియల్‌మీ జీటీ7 ప్రో ఫోన్ చైనా మోడల్ ఫోన్ 6500 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీతో వస్తే, ఇండియా మోడల్ 5,800 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీతో వస్తుంది. ఈ బ్యాటరీకి 120 వాట్ల ఫాస్ట్ చార్జింగ్ మద్దతు ఉంటుంది. రియల్‌మీ జీటీ7 ప్రో ఫోన్ కేవలం 30 నిమిషాల్లో చార్జింగ్ అవుతుంది.

# ఆ పొదుపు పథకానికి జై కొట్టిన మహిళలు దేశంలో ఎన్ని ఖాతాలను ప్రారంభించారంటే



ప్రజల సంక్షేమం, జీవన ప్రమాణాలను మెరుగుపర్చడం కోసం ప్రభుత్వాలు వివిధ పొదుపు పథకాలను అమలు చేస్తాయి. వాటిలో డబ్బులను ఇన్వెస్ట్ చేయడం ద్వారా ఆయా కుటుంబాలు ఆర్థిక అభ్యున్నతి సాధిస్తాయి. ముఖ్యంగా పొదుపు అనే ప్రతి ఒక్కరికీ అత్యంత అవసరం. దాని మీదుగానే వారి జీవన పరిస్థితి ఆధారపడి ఉంటుంది. మహిళల కోసం కేంద్రప్రభుత్వం ప్రకటించిన కొత్త పథకానికి విపరీతమైన ఆధరణ లభిస్తోంది. దేశ వ్యాప్తంగా సుమారు 4.33 మిలియన్ల మంది దీనిలో చేరారు. 2023 ఏప్రిల్ నెలలో మహిళా సమ్మాన్ పథకం పేరుతో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ దీన్ని ప్రారంభించారు. మహిళా సమ్మాన్ పథకానికి మంచి ఆదరణ లభించిందని ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి ఇటీవల లోక్ సభలో వెల్లడించారు. అన్ని రాష్ట్రాల ప్రజలు దీనిలో చేరుతున్నారని తెలిపారు. మహారాష్ట్ర 7,46,223 ఖాతాలతో అగ్రస్థానంలో ఉందన్నారు. ఆ తర్వాత స్థానాల్లో తమిళనాడు (2,69,532), ఒడిశా (4,16,989), కర్ణాటక (2,93,007), ఉత్తర ప్రదేశ్ (2,69,532) కొనసాగుతున్నట్లు వెల్లడించారు. వీటి వెనుక పశ్చిమ బెంగాల్ (2,54,777), రాజస్థాన్ (2,22,169), ఆంధ్రప్రదేశ్ (2,11,016), గుజరాత్ (1,55,267), హిమాచల్ ప్రదేశ్ (1,43,704), మధ్యప్రదేశ్ (1,39,506) ఉన్నాయన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా గతేడాది ఏప్రిల్ లో ఈ పథకాన్ని ప్రారంభించారు. దీని పూర్తి పేరు మహిళా సమ్మాన్ సేవింగ్స్ సర్టిఫికెట్ పథకం. దీని ద్వారా అధిక వడ్డీ రేటు అందజేస్తారు. ఈ పథకంలో గరిష్టంగా రూ.2 లక్షల వరకూ డిపాజిట్ చేసుకోవచ్చు. ఇది సింగల్ టైమ్ ఇన్వెస్ట్ మెంట్ స్కీమ్. అంటే డబ్బులను ఒకేసారి డిపాజిట్ చేసేయాలి. ఈ పథకం కాలపరిమితి రెండేళ్లు ఉంటుంది. మెచ్యూరిటీ తర్వాత మీ పెట్టుబడికి వడ్డీని కలిపి అందజేస్తారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి వడ్డీ లెక్కగడతారు. మహిళా సమ్మాన్ పథకం 2025 మార్చి వరకూ మాత్రమే అందుబాటులో ఉంటుంది. దీనిలో డిపాజిట్లకు ప్రస్తుతం 7.50 వడ్డీ అందజేస్తున్నారు. మహిళలు తమ పేరుమీద, లేకపోతే తన మైనర్ బాలిక పేరు మీద ఖాతా తీసుకోవచ్చు. ఈ పథకంలో కనీసం వెయ్యి రూపాయలను ఇన్వెస్ట్ చేసుకోవచు. ఉదాహరణకు మహిళా సమ్మాన్ పథకంలో రూ.రెండు లక్షలు పెట్టుబడి పెడితే మెచ్యూరిటీ తర్వాత రూ.2.32 లక్షలు చేతికి వస్తాయి. రెండేళ్లలో 32 వేల రూపాయల వడ్డీ అందుతుంది. మధ్యలో ఖాతాను మూసివేయడానికి వీలుండదు. అయితే అత్యవసర సమయంలో మాత్రం మినహాయింపు ఇస్తారు. ఈ పథకంలో చేరడానికి వయో పరిమితి లేదు. దేశంలోని మహిళలందరూ అర్హులే. ఒకరు ఎన్ని ఖాతాలైనా ప్రారంభించవచ్చు. వీటికి పరిమితి లేదు. అయితే మూడు నెలలకు ఒక్కసారి మాత్రమే తీసుకునే అవకాశం ఉంటుంది. మహిళలకు ఆర్థికంగా మద్దతు ఇచ్చేందుకు నరేంద్ర మోదీ ప్రభుత్వం ఈ కొత్త పథకాన్ని తీసుకువచ్చింది. ఎలాంటి రిస్క్ లేకుండా ఆదాయాన్ని కోరుకునేవారికి చాలా ఉపయోగంగా ఉంటుంది.

# గోల్డ్ లవర్స్‌కు గోల్డెన్ న్యూస్ భారీగా తగ్గిన బంగారం ధర తులం ఎంతంటే



బంగారం ధరలు మళ్లీ తగ్గుముఖం పట్టాయి. గత మూడు రోజులుగా భారీగా తగ్గుతున్నాయి. గోల్డ్ లవర్స్‌కి ఇది నిజంగానే గోల్డెన్ న్యూస్ అండీ..! మరి లేట్ ఎందుకు హైదరాబాద్‌లో తులం బంగారం ఎంతుందంటే. బంగారం ధరలు మళ్లీ తగ్గుముఖం పడుతున్నాయి. ఆ మధ్య ఆల్‌టైమ్ హై రికార్డులతో హోరెత్తించినా.. ఆ తర్వాత వరుసగా క్షీణించాయి. కానీ తిరిగి పరుగులు పెట్టిన గోల్డ్ రేట్లు.. ఇప్పుడు పతనం దిశగా సాగుతున్నాయి. వరుసగా మూడు రోజుల నుంచి బంగారం ధరలు భారీగా తగ్గుముఖం పడుతున్నాయి. 24 క్యారెట్ల బంగారంపై సుమారు రూ. 2410 మేరకు తగ్గింది. నిన్నటితో పోలిస్తే 10 గ్రాముల బంగారం ధర కూడా స్వల్పంగా తగ్గింది. అటు వెండి ధరలు కూడా గత మూడు రోజుల్లో రూ. 2600 మేరకు తగ్గాయి. హైదరాబాద్‌లో పది గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర 77వేల 230 రూపాయలు పలుకుతోంది. అలాగే, 22 క్యారెట్ల గోల్డ్ రేట్ 70వేల 790గా ఉంది. ఇక, వెండి ధర కూడా తగ్గి.. ప్రస్తుతం కిలో వెండి 97వేల 900 దగ్గర ట్రేడ్ అవుతోంది. ఇక దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం ధరలు ఎలా ఉన్నాయంటే.. ఢిల్లీలో పది గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ. 77,380గా ఉండగా.. 22 క్యారెట్ల గోల్డ్ రేట్ రూ. 70,940గా ఉంది. అటు ముంబై, కోల్‌కతా, బెంగళూరు, చెన్నైలో పది గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ. 77,230గా ఉండగా.. 22 క్యారెట్ల గోల్డ్ రేట్ రూ. 70,790గా కొనసాగుతోంది. కాగా, ఈ ధరలు బుధవారం ఉదయం ఆరు గంటలకు నమోదైనవిగా గమనించగలరు. బంగారం కొనుగోలు చేసే ముందు ఒకసారి ధరలు చెక్ చేసుకోవడం బెటర్.

## టిపిసి సభ్యుడు కే. కృష్ణకు సన్మానం




**సనత్ నగర్, తెలంగాణ సేన న్యూస్ :** బిఎస్ఎన్ఎల్ సంస్థలో టెలిఫోన్ అడ్వైజరీ కమిటీ సభ్యుడిగా నియమితుడైన చాచానెహ్రూనగర్ కు చెందిన కే. కృష్ణను ఆదివారం స్థానిక యూత్ అసోసియేషన్ సభ్యులు సన్మానించి, అభినందనలు తెలిపారు. నర్సింగ్ రావు, దుర్గేష్, భీమ్ రావు, గోపాల్, రమేష్, సల్మాన్, ప్రభాకర్ లు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థిని గెలిపించండి గర్నేపల్లి కృష్ణమూర్తి



**తెలంగాణ సేన న్యూస్ :** ఈ నెల 27న జరగనున్న ఉమ్మడి కరీంనగర్, అదిలాబాద్, మెదక్, నిజామాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో బిజెపి అభ్యర్థి చిన్నమైల్ డాక్టర్ అంజిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని బిజెపి ఓ బి సి జిల్లా ప్రధాన కార్యదర్శి గర్నేపల్లి కృష్ణమూర్తి ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలలో బిజెపి అభ్యర్థి అంజిరెడ్డిని గెలిపిస్తే గ్రాడ్యుయేట్లకి విద్య, ఉపాధి, సంక్షేమంతోపాటు బంగారు భవిష్యత్తుకు భరోసా, విద్యార్థులు, ప్రభుత్వ ఉద్యోగాలకు చేయూత, స్వయం ఉపాధి, ఉద్యోగ అవకాశాల కల్పన, ఉద్యోగ భద్రత నిరుద్యోగ నిర్మూలనాకు ప్రాధాన్యం గ్రాడ్యుయేట్ల సంక్షేమం మరియు భద్రతకు పెద్దపీట వేస్తామని అన్నారు. ఉద్యోగుల హక్కులకై పోరాటం, న్యాయవాదుల సంక్షేమానికి కృషి, వైద్య రంగ అభివృద్ధికి భరోసా కల్పించడం జరుగుతుందని అన్నారు. జరుగనున్న ఎన్నికలలో గ్రాడ్యుయేట్ లందరూ మొదటి ప్రాధాన్యత ఓటు కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు.

## నేడు కంటోన్మెంట్ లో ఘనంగా రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసిఆర్ జన్మదిన వేడుకలు




**కంటోన్మెంట్, తెలంగాణ సేన న్యూస్ 16 :** తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పుట్టినరోజు వేడుకలను సోమవారం కంటోన్మెంట్ లో ఘనంగా నిర్వహించనున్నట్లు బోయిన్ పల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ టిఎన్ శ్రీనివాస్ తెలిపారు. రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు పుట్టినరోజు సందర్భంగా ఆదివారం రసూల్ పురా లోని గన్ బజార్ లో వాలీబాల్ టోర్నమెంట్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో సుమారు 6 జట్లు పాల్గొనగా, గెలుపొందిన క్రీడాకారులకు మాజీ చైర్మన్ టిఎన్ శ్రీనివాస్ బహుమతులను అందజేశారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ ఏడాది కూడా మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు ఆయన వెల్లడించారు. నేడు సోమవారం కేసీఆర్ జన్మదినం సందర్భంగా కంటోన్మెంట్ టిఆర్ఎస్ నాయకులు ఆధ్వర్యంలో జేబీఎస్ చౌరస్తా వద్ద పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ వార్డు ప్రెసిడెంట్ కుమార్ ముదిరాజ్, హమీద్ ,సమీర్, ఆసిఫ్ ముజాహిద్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల కమిషన్ కు అటనమస్ ఎందుకు ఇవ్వడం లేదు

న్యాయవాది కోరి చంద్ర శేఖర్

**ములుగు జిల్లా ప్రతినిధి : తెలంగాణ సేన న్యూస్ :** ఎన్నికల కమిషన్ కు అటనమస్ ఇస్తే, రాజకీయ పార్టీల ఆటలు సాగవు ఎన్నికల కమిషన్ కు అటనమస్ ఇస్తే, ఎన్నికల చట్టం ప్రకారం ఎన్నికల జరిపితే ఆధిపత్య పెత్తందార్లు కులాలకు రాజ్యాధికారం పై పట్టు పోతుంది. ఎన్నికల కమిషన్ కు అటనమస్ ఇస్తే, రాజకీయ నాయకులు జైల్లో నే చచ్చేదాక కేసులు ఉంటాయన్నారు.ఎన్నికల కమిషన్ కు అటనమస్ ఇస్తే, రాజ్యాంగం అన్నా, చట్టాలు అన్నా, ఆధిపత్య పెత్తందార్లు కులాలకు భయం ఉంటుంది. ఎన్నికల కమిషన్ కు అటనమస్ ఇస్తే బడ్జెట్ తో దేశం అభివృద్ధి చెందిన దేశం నిలుస్తుంది. ఎన్నికల కమిషన్ కు అటనమస్ ఇస్తే, నీతి నిజాయితీ కలిగిన పేదవాడు కూడా ప్రజా సేవలో నాయకుడై నిలుస్తారు.ఎన్నికల కమిషన్ కు అటనమస్ ఇస్తే, నిక్కచ్చిగా నిక్కమైన ప్రజా ప్రతినిధులు ఎన్నికై నిలుస్తారు. ఎన్నికల కమిషన్ కు అటనమస్ ఇస్తే, నిజమైన ప్రజాస్వామ్య దేశంలో ఏర్పాడుతుంది. అందుకే ఏ రాజకీయ పార్టీ ఎన్నికల కమిషన్ కు అటనమస్ ఇవ్వాలి అని అడగదు, ప్రశ్నించదు ఆలోచించదన్నారు. ఎప్పటికైనా ప్రజల్లో చైతన్యం రావాలన్నారు.

Editor, printed and owned by Bommarboyina Venkanna, Associate Editor K Rajendra Prasad "office: Amber Nagar, Parshigutta, Secundrabad, Cell.no: 099592 36324, 9912824332